

మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news








PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

| కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 4 సంచిక : 35 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | బుధవారం 02-07-2025 |
|---|---|---|---|---|---|


# కేంద్ర కేబినేట్... కీలక నిర్ణయాలు..!!

## కొత్త స్పోర్ట్స్ పాలసీకి ఆమోదం

మౌలిక సదుపాయాలతో పాటు క్రీడాకారుల సమగ్ర అభివృద్ధికి దిశానిర్దేశం

- అటు రీసెర్చ్ డెవలప్‌మెంట్ & ఇన్నోవేషన్ స్కీమ్‌కు కూడా క్యాబినెట్ ఆమోద ముద్ర
- రూ. 1 లక్ష కోట్లతో కార్పస్ ఫండ్‌తో దీన్ని ఏర్పాటు చేయనున్నారు
- రీసెర్చ్ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పించడమే ప్రధాన ఉద్దేశం
- దీర్ఘకాలిక తక్కువ వడ్డీ లేదా వడ్డీ లేని రుణాలు అందించనుంది కేంద్రం
- రూ. 1,853 కోట్లతో 46.7 కిమీ మేర 4 వరుసలుగా రహదారి నిర్మించనుంది
- అటు రామేశ్వరం కనెక్టివిటీని కూడా ఈ రహదారి మరింత పెంచనుంది

దేశంలోని క్రీడాకారులను వెలుగులోకి తెచ్చేందుకు కేంద్ర క్యాబినెట్ కొత్త నేషనల్ స్పోర్ట్స్ పాలసీకి ఆమోదం తెలిపింది. మౌలిక సదుపాయాలతో పాటు క్రీడాకారుల సమగ్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేయనుంది. అటు రీసెర్చ్ డెవలప్‌మెంట్ & ఇన్నోవేషన్ స్కీమ్‌కు కూడా క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. రూ. 1 లక్ష కోట్లతో కార్పస్ ఫండ్‌తో దీన్ని ఏర్పాటు చేయనున్నారు.



దేశంలోని క్రీడాకారులను వెలుగులోకి తెచ్చేందుకు కేంద్ర క్యాబినెట్ కొత్త నేషనల్ స్పోర్ట్స్ పాలసీకి ఆమోదం తెలిపింది. మౌలిక సదుపాయాలతో పాటు క్రీడాకారుల సమగ్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేయనుంది. అటు రీసెర్చ్ డెవలప్‌మెంట్ & ఇన్నోవేషన్ స్కీమ్‌కు కూడా క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. రూ. 1 లక్ష కోట్లతో కార్పస్ ఫండ్‌తో దీన్ని ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా రీసెర్చ్ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పించడమే ప్రధాన ఉద్దేశం. అలాగే దీర్ఘకాలిక తక్కువ వడ్డీ లేదా వడ్డీ లేని రుణాలు అందించనుంది కేంద్రం. అలాగే తమిళనాడులో పరమాకుడి-రామనాథపురం మధ్య 4 వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. రూ. 1,853 కోట్లతో 46.7 కిమీ మేర 4 వరుసలుగా రహదారి నిర్మించనుంది. అటు రామేశ్వరం కనెక్టివిటీని కూడా ఈ రహదారి మరింత పెంచనుంది.




# స్కూల్ విద్యార్థినిపై కీచక ఉపాధ్యాయుడి నీచత్వం..!

## దేహశుద్ధి చేసిన గ్రామస్థులు!

విద్యార్థినుల పట్ల ఓ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కీచకుడిగా మారాడు. కామంతో కళ్ళు మూసుకుపోయిన బడి ఉపాధ్యాయుడు ఓ విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఇదేమని ప్రశ్నించిన విద్యార్థుల తల్లిదండ్రులతో రెట్టింపు నీచంగా మాట్లాడాడు. మీ పట్ల అలా వ్యవహరించనందుకు సంతోషించమంటూ... వ్యంగ్యాస్త్రాలు సంధిస్తూ వారిపట్ల మరింత దురుసుగా ప్రవర్తించాడు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు..

**నెల్లూరు :** భావితరానికి విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు విద్యార్థినుల పట్ల కీచకుడిగా మారాడు. కామంతో కళ్ళు మూసుకుపోయిన బడి ఉపాధ్యాయుడు ఓ విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఇదేమని ప్రశ్నించిన విద్యార్థుల తల్లిదండ్రులతో రెట్టింపు నీచంగా మాట్లాడాడు. మీ పట్ల అలా వ్యవహరించనందుకు సంతోషించమంటూ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తూ వారిపట్ల మరింత దురుసుగా ప్రవర్తించాడు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు ఆ ఉపాధ్యాయుడికి పాఠశాలలోనే దేహశుద్ధి చేశారు. నెల్లూరు జిల్లా వరికుంటపాడు ..2వ పేజీలో

# తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదు..!!

## కేసీఆర్, హరీశ్‌రావు సంతకాలే తెలంగాణకు మరణశాసనం

- ప్రజాభవన్‌లో 'గోదావరి-బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది
- నీటిపారుదల శాఖను పదేళ్లపాటు కేసీఆర్, హరీశ్‌రావు చూశారు
- రాష్ట్ర నీటి హక్కులను వాళ్లు కాపాడతారని అందరూ భావించారు
- కృష్ణా పరివాహక ప్రాంతం పరంగా చూస్తే తెలంగాణకే ఎక్కువ దక్కాలి

2 లో

ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో కేటాయించిన 299 టీఎంసీలు వాడుకోలేని పరిస్థితి వచ్చింది
ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదు
ఏపీ మాత్రం పూర్తిచేసుకున్న ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోంది
ఉమ్మడి ఏపీలో రూ.38వేల కోట్లతో ప్రాణహిత-చేవెళ్ల చేపట్టారు
పార్టీని బతికించుకునేందుకు మళ్లీ జలాల సెంటిమెంట్‌ను ఎత్తుకున్నారు : సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్:** తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి చెందిన నీటిహక్కులు కాపాడటంలో రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాడుతూనే ఉంటామని చెప్పారు. ప్రజాభవన్‌లో 'గోదావరి-బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "నీటిపారుదల శాఖను పదేళ్లపాటు కేసీఆర్, హరీశ్‌రావు చూశారు. రాష్ట్ర నీటి హక్కులను వాళ్లు కాపాడతారని అందరూ భావించారు. కానీ వాళ్లే రాష్ట్రానికి నష్టం చేశారు. 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని.. 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే అభ్యంతరం లేదని 2015లో సంతకం చేశారు. 2015లో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయి. కృష్ణా పరివాహక ప్రాంతం పరంగా చూస్తే తెలంగాణకే ఎక్కువ దక్కాలి. ప్రాజెక్టులు ..2వ పేజీలో



# ఆపరేషన్ సిందూర్‌తో భారత ఆయుధాలకు పెరిగిన డిమాండ్..

- "ఆకాశ్" క్షిపణి వ్యవస్థతో పాటు "గరుడ" ఫిరంగులపై బ్రెజిల్ ఆసక్తి!
- మార్కెట్లోకి ఏదైనా వస్తువు వచ్చిందంటే దాని పనితీరు గురించి ఆకట్టుకునే ప్రకటనలు అవసరం
- దేశాల రక్షణ కోసం వినియోగించే ఆయుధాలకు కూడా వర్తిస్తుంది

గత కొన్ని దశాబ్దాలుగా రక్షణ పరికరాలు, ఆయుధాల గురించి ప్రస్తావన వస్తే అమెరికా, రష్యా వంటి అగ్రరాజ్యాలు గురించే చెప్పుకుంటారు. కానీ ఇప్పుడు ఆ జాబితాలో ప్రపంచంలోనే జనాభాలో అతిపెద్ద దేశంగా, ఆర్థిక వ్యవస్థల్లో 4వ స్థానంలో ఉన్న భారత్ గురించి చెప్పుకుంటున్నారు. అందుకు కారణం పాకిస్థాన్‌లోని ఉగ్రవాదు శక్తులను మట్టికలిపించేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్. ఉన్న స్థలం నుంచే పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన తీరుతో..ఈ ఆపరేషన్‌లో భారత్ ఉపయోగించిన ఆయుధాలకు అంతర్జాతీయంగా డిమాండ్ పెరిగింది. ఇదే ఇప్పుడు భారత్‌కు సరికొత్త అవకాశాలను తెచ్చిపెడుతోంది. ..2వ పేజీలో

# 'సూపర్‌సిక్స్' అమలుకు.... కట్టుబడి ఉన్నాం..!!

## ప్రతినెలా ఒకటో తేదీన గ్రామాలు కళకళలాడేందుకు పింఛన్లే ప్రధాన కారణం

- తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో సీఎం పింఛన్లు పంపిణీ
- గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదు..
- తాము పేదలను ఆదుకునేందుకు 'పేదల సేవలో' కార్యక్రమం చేపట్టాం
- పింఛన్ల కోసమే నెలకు రూ.2,750 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చాం..
- విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తామని చెప్పాం
- వైకాపా హయాంలో జరిగిన విధ్వంసం నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు
- గతంలో వ్యవస్థలన్నీ పడకేశాయి. ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది..
- అభివృద్ధి చేస్తాం.. సంపద సృష్టిస్తాం. పెరిగిన ఆదాయాన్ని పేదలకు పంచుతాం
- రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా వెళ్తున్నాం...
- సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నాం...
- తల్లికి వందనం కింద రూ.10వేల కోట్లు జమ చేశాం..
- ఆగస్టు 15 నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం
- యోగాంధ్రతో 2 గిన్నిస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ రికార్డులు నెలకొల్పాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

2 లో

**మలకపల్లి:** ప్రతినెలా ఒకటో తేదీన గ్రామాలు కళకళలాడేందు



కు పింఛన్లే ప్రధాన కారణమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో సీఎం పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన ప్రజా వేదికలో ఆయన మాట్లాడారు. సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సందర్భంగా వేదికపై సీఎం డప్పు కొట్టారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదని చంద్రబాబు అన్నారు. తాము పేదలను ఆదుకునేందుకు 'పేదల సేవలో' కార్యక్రమం

పల్లె సాక్షి
palleosakshi2022@gmail.com
బుధవారం 02 జూలై, 2025

# ఆపరేషన్ సిందూర్‌తో భారత ఆయుధాలకు పెరిగిన డిమాండ్..

**"ఆకాశ్" క్షిపణి వ్యవస్థతో పాటు "గరుడ" ఫిరంగులపై బ్రెజిల్ ఆసక్తి!**

**మార్కెట్లోకి ఏదైనా వస్తువు వచ్చిందంటే దాని పనితీరు గురించి ఆకట్టుకునే ప్రకటనలు అవసరం**

**దేశాల రక్షణ కోసం వినియోగించే ఆయుధాలకు కూడా వర్తిస్తుంది**

**గత కొన్ని దశాబ్దాలుగా రక్షణ పరికరాలు, ఆయుధాల గురించి ప్రస్తావన వస్తే అమెరికా, రష్యా వంటి అగ్రరాజ్యాలు గురించే చెప్పుకుంటారు. కానీ ఇప్పుడు ఆ జాబితాలో ప్రపంచంలోనే జనాభాలో అతిపెద్ద దేశంగా, ఆర్థిక వ్యవస్థల్లో 4వ స్థానంలో ఉన్న భారత్ గురించి చెప్పుకుంటున్నారు. అందుకు కారణం పాకిస్థాన్‌లోని ఉగ్రవాదు శక్తులను మట్టికలిపించేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్. ఉన్న స్థలం నుంచే పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన తీరుతో..ఈ ఆపరేషన్‌లో భారత్ ఉపయోగించిన ఆయుధాలకు అంతర్జాతీయంగా డిమాండ్ పెరిగింది. ఇదే ఇప్పుడు భారత్‌కు సరికొత్త అవకాశాలను తెచ్చిపెడుతోంది.**

మార్కెట్లోకి ఏదైనా వస్తువు వచ్చిందంటే దాని పనితీరు గురించి ఆకట్టుకునే ప్రకటనలు అవసరమవుతాయి. ఒకవేళ ఆ ఉత్పత్తి నిజంగానే బాగుంటే ఎలాంటి ప్రకటనల అవసరం లేకుండా మౌత్ పబ్లిసిటీతోనే మార్కెట్‌ను చుట్టేస్తుంది. ఈ సూత్రం కేవలం వినియోగదారుల వస్తువులకే కాదు.. దేశాల రక్షణ కోసం వినియోగించే ఆయుధాలకు కూడా వర్తిస్తుంది. గత కొన్ని దశాబ్దాలుగా రక్షణ పరికరాలు, ఆయుధాల గురించి ప్రస్తావన వస్తే అమెరికా, రష్యా వంటి అగ్రరాజ్యాలు, సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఇజ్రాయెల్, జర్మనీ, జపాన్, చైనా, కొరియా వంటి దేశాల గురించే చెప్పుకుంటారు. కానీ ఇప్పుడు ఆ జాబితాలో ప్రపంచంలోనే జనాభాలో అతిపెద్ద దేశంగా, ఆర్థిక వ్యవస్థల్లో 4వ స్థానంలో ఉన్న భారత్ గురించి చెప్పుకోవాల్సి వస్తోంది. ఇందుకు కారణం ఈ మధ్య పాకిస్తాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో భారత్ చేపట్టిన "ఆపరేషన్ సింధూర్" ప్రపంచవ్యాప్తంగా విస్తృత చర్చనీయాంశంగా మారింది. తక్కువ ఎత్తులో రాడార్ కంటికి చిక్కకుండా ప్రయోగించే డ్రోన్ల నుంచి ఆకాశమార్గంలో ప్రయోగించే క్షిపణులు, ఫైటర్ జెట్ల వరకు అన్నింటినీ భారత్ సమర్థవంతంగా ఎదుర్కోవడం ఒకెత్తయితే.. సొంత శాటిలైట్ సమాచారంతో పక్కాగా.. నిక్కచ్చిగా శత్రు సైనిక, ఉగ్రవాద స్థావరాలను గుర్తించి.. వాటిని మాత్రమే ధ్వంసం చేయడం భారత్ శక్తి, సామర్థ్యాలకు మచ్చుతునకగా నిలిచాయి. ఈ పరిస్థితుల్లో భారత్ ఈ ఆపరేషన్‌లో ఉపయోగించిన ఆయుధాలకు అంతర్జాతీయంగా డిమాండ్ పెరిగింది. ఎయిర్ డిఫెన్స్‌లో రష్యా అందించిన %వా%-400తో పాటు భారత్ సొంతంగా సమకూర్చుకున్న "ఆకాశ్" క్షిపణి వ్యవస్థ అత్యంత కీలకంగా




మారిందన్న విషయం తెలిసిందే. బ్రెజిల్ తాజాగా ఆకాశ్ క్షిపణులతో పాటు భారత్ తయారీ "గరుడ" ఫిరంగి వ్యవస్థను కూడా కొనుగోలు చేసేందుకు ఆసక్తిని ప్రదర్శిస్తోంది. రక్షణ సహకారానికి సంబంధించి భారతదేశం, బ్రెజిల్ మధ్య కొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. భారతదేశంలో తయారు చేసిన 'ఆకాశ్' వాయు రక్షణ వ్యవస్థను కొనుగోలు చేయడానికి బ్రెజిల్ అమితాసక్తిని కనబరిచింది. ఇది DRDO అభివృద్ధి చేసిన ఆకాశ్ క్షిపణ 45 కిలోమీటర్ల దూరం వరకు వాయుమార్గం నుంచి వచ్చే శత్రు దేశ క్షిపణులు, యుద్ధ విమానాలను ధ్వంసం చేస్తుంది. దీన్ని మీడియం రేంజ్ సర్ఫేస్ (ఉపరితలం) టూ ఎయిర్ (గగనతలం)మిస్సైల్ సిస్టమ్‌గా వ్యవహరిస్తారు. పాకిస్తాన్ ప్రయోగించిన అనేక క్షిపణులను, ఫైటర్ జెట్లను గాల్లోనే ధ్వంసం చేయడంలో ఆకాశ్ అత్యంత సమర్థవంతంగా పనిచేసింది. ఆకాశ్ పనితీరును యావత్ ప్రపంచం ప్రత్యక్షంగా గమనించింది. యుద్ధ క్షేత్రంలో ఆయుధం పనితీరును మించిన అడ్వర్టైజ్‌మెంట్ మరొకటి ఉండదు. ఇప్పుడు అదే జరిగింది.

**మోదీ బ్రెజిల్ టూర్‌లో కీలక ఒప్పందం..** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2025 జూలై 5 నుంచి 8 మధ్య బ్రెజిల్ పర్యటనలో ఉంటారు. ఈ సమయంలో రెండు దేశాల మధ్య ఒక ప్రధాన రక్షణ ఒప్పందం జరగనుంది. ఇది భారతదేశం-బ్రెజిల్ వ్యూహాత్మక భాగస్వామ్యానికి కొత్త బలాన్ని ఇస్తుంది. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం శత్రువుల వైమానిక దాడులను భగ్నం చేస్తూ.. 'ఆకాశ్' వంటి స్వదేశీ వ్యవస్థలు ఏదైనా సవాలును పూర్తిగా ఎదుర్కోగలవని నిరూపించింది. అందుకే ఇతర దేశాలు కూడా భారత రక్షణ వ్యవస్థలోని "ఆకాశ్"పై నమ్మకాన్ని ప్రదర్శిస్తున్నాయి.

ప్రస్తుతం, 'ఆకాశ్' వ్యవస్థను భారత సైన్యం, వైమానిక దళంలో మోహరించారు. బ్రెజిల్ దీనిని కొనుగోలు చేస్తే, అది భారతదేశ రక్షణ సాంకేతిక పరిజ్ఞానం ఎగుమతిలో కొత్త రికార్డు అవుతుంది. ఇది ప్రపంచానికి భారతదేశానికి సరికొత్త ఇమేజ్‌ను అందిస్తుంది. దీనితో పాటు బ్రెజిల్ తన నావికా శక్తిని పెంచుకునే ప్రణాళికపై కూడా పనిచేస్తోంది. ఇందులో అణు జలాంతర్గాములు కూడా ఉన్నాయి. ఈ పరిస్థుల్లో భారత్-బ్రెజిల్ మధ్య జరిగే ఒప్పందం ప్రపంచంలోని మారుతున్న రక్షణ సమీకరణాలను ప్రతిబింబిస్తుంది. ప్రపంచంలోని అభివృద్ధి చెందుతున్న దేశాలు ఇప్పుడు స్వదేశీ లేదా భాగస్వామ్య రక్షణ పరిష్కారాలపై ఎక్కువగా ఆధారపడుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ విజయం భారతదేశాన్ని నమ్మకమైన రక్షణ భాగస్వామి ఇమేజ్‌ను మరింత బలోపేతం చేసింది. ప్రపంచ ఆయుధ వ్యవస్థలో ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న పాశ్చాత్య దేశాలకు ఓరకంగా సవాల్ విసురుతోంది.

**క్షిపణులే కాదు.. ఫిరంగులు కూడా..** ఆసక్తికరంగా, బ్రెజిల్ భారతదేశ 'ఆకాశ్' వైమానిక రక్షణ వ్యవస్థపైనే కాకుండా "గరుడ" ఫిరంగి వ్యవస్థపై కూడా ఆసక్తి చూపింది. తద్వారా ప్రపంచం భారతదేశ రక్షణ శక్తిని నిశితంగా గమనిస్తోందని అర్థమవుతోంది. స్వదేశీ సాంకేతికత బలంతో భారతదేశం రక్షణ రంగంలో మరో పెద్ద ముందడుగు వేసింది. భారత్ ఫోర్జ్ అభివృద్ధి చేసిన %+ూా=ఖణూా 105 ఎ%2 ఫిరంగి వ్యవస్థ ఇప్పుడు అంతర్జాతీయంగా వార్తల్లో నిలిచింది. దీని ప్రత్యేకత ఏమిటంటే ఈ ఫిరంగిని విమానం నుంచి పారాడ్రాప్ చేయవచ్చు. తద్వారా దీనిని కొన్ని నిమిషాల్లో క్లిష్ట ప్రాంతాలలో కూడా మోహరించే వెసులుబాటు ఈ ఫిరంగులు ఉంది. 360 డిగ్రీల్లో ఆయుధాన్ని ప్రయోగించే వెసులుబాటు ఉంది. అలాగే దీన్ని ఒక ఆల్ టెర్రయిన్ వాహనంపై అమర్చడం వల్ల వేగంగా ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి సులభంగా తరలించవచ్చు. "గరుడ" వ్యవస్థ భారతదేశం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగం. 2016, 2018, 2020లో రక్షణ పరికరాల రూపకల్పన, తయారీ ప్రక్రియను సరళీకృతం చేస్తూ దేశీయంగా ఆయుధాలను తయారుచేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. దేశ భద్రతను బలోపేతం చేయడంతో పాటు విదేశీ ఆయుధాలపై ఆధారపడటాన్ని తగ్గించడం దీని ఉద్దేశ్యం. స్వయం సమృద్ధి సాధించుకునే ప్రయత్నాలు కాస్తా.. భారత్‌ను ప్రపంచ పటంపై అధునాతన ఆయుధాలను అందించగల దేశంగా మార్చేస్తున్నాయి.

## 'సూపర్‌సిక్స్' అమలుకు కట్టుబడి ఉన్నాం

**(మొదటిపేజి తరువాయి)** చేపట్టామని తెలిపారు. పింఛన్ల కోసమే నెలకు రూ.2,750 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. "రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇ చ్చాం.



విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తామని చెప్పాం. వైకా పా హయాంలో జరిగిన విధ్వంసం నా జీవితంలో ఎప్పుడూ చూడలే దు. గతంలో వ్యవస్థలన్నీ పడకేశా యి. ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. అభివృద్ధి చేస్తాం.. సంపద సృష్టిస్తాం. పెరిగిన ఆదాయాన్ని పేదలకు పంచుతాం. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా వెళ్తున్నాం. సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నాం. తల్లికి వందనం కింద రూ.10వేల కోట్లు జమ చేశాం. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. విశాఖలో నిర్వహించిన యోగాంధ్రతో 2 గిన్నిస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ రికార్డులు నెలకొల్పాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

## తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదు..!!

**(మొదటిపేజి తరువాయి)** పూర్తికాకపోవడంతో కేటాయించిన 299 టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితి వచ్చింది. ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఏపీ మాత్రం పూర్తిచేసుకున్న ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోంది. ఉమ్మడి ఏపీలో రూ.38వేల కోట్లతో ప్రాణహిత-చేవెళ్ల చేపట్టారు. దాన్ని పక్కనపెట్టి కేసీఆర్ కాళేశ్వరం ఎత్తిపోతలు చేపట్టారు. కమీషన్లకు కక్కుర్తిపడి రూ. లక్షల కోట్లతో నిర్మించారు. అంత ఖర్చు చేసి 168 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ జలాల సెంటిమెంట్‌ను ఎత్తుకున్నారు. గోదావరిలో వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని కేసీఆర్ మాట్లాడారు. కేటాయింపులు ఉన్న 968 టీఎంసీలు వాడుకోకుండా వృథాగా పోతున్నాయని ఎలా అంటారు?ప్రాజెక్టులు పూర్తి చేసి వాడుకుంటే ఇంకా మిగులు జలాలు ఎక్కడ ఉంటాయి? మిగులు జలాలతోనే బనకచర్ల నిర్మిస్తున్నామని ఏపీ చెప్తోంది.

**జగన్ దిగిపోగానే సెంటిమెంట్‌తో కేసీఆర్ రెచ్చగొడుతున్నారు...** కేసీఆర్ మాటలతోనే గోదావరి జలాలను కృష్ణాకు తరలించేందుకు జగన్ ప్రయత్నించారు. జగన్ సీఎంగా ఉన్నన్ని రోజులు ఏపీ ప్రాజెక్టుల గురించి కేసీఆర్, హరీశ్‌రావు మాట్లాడలేదు. జగన్ దిగిపోయి.. చంద్రబాబు సీఎం కాగానే జలాల సెంటిమెంట్‌తో కేసీఆర్ రెచ్చగొడుతున్నారు. నీటి కేటాయింపుల గురించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడట్లేదు?ఏపీ నుంచి కేంద్రంలో ఉన్న మంత్రులు రోజూ దిల్లీలో ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఉన్న కేంద్రమంత్రులు ఎలాంటి ప్రయత్నం చేయట్లేదు. చావుబతుకుల్లో ఉన్న భారాసను బతికించాలని భాజపా నేతలు చూస్తున్నారు.

**బనకచర్ల ప్రాజెక్టును కేంద్రం పూర్తిగా తిరస్కరించలేదు...** పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం తిప్పి పంపడం తాత్కాలికమే. ఈ ప్రాజెక్టును కేంద్రం పూర్తిగా తిరస్కరించలేదు. పునఃపరిశీలన తర్వాతైనా ఈ ప్రాజెక్టు మళ్లీ తెరమీదకు వస్తుంది. మన హక్కులు కాపాడుకోవాలంటే కేంద్రంపై నిరంతరం పోరాటం చేయాలి. 11 ఏళ్లుగా తెలంగాణను కేంద్రంలోని భాజపా నిర్లక్ష్యం చేస్తోంది. రాష్ట్రానికి అన్యాయం చేస్తోన్న భాజపాపై పోరాటం ఉద్ధృతం చేయాలి"అని సీఎం రేవంత్ అన్నారు.

# స్కూల్ విద్యార్థినిపై కీచక ఉపాధ్యాయుడి నీచత్వం..

**(మొదటిపేజి తరువాయి)** మండలం తూర్పు బోయమడుగుల మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ ఘటన జరిగింది. కీచకుడైన ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు చేసేందుకు గ్రామస్తులంతా ఏకం కావడంతో అక్కడ నుంచి పరారయ్యేందుకు యత్నించాడు. గ్రామస్థులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. గ్రామస్తులు, బాధితులు తెలిపిన సమాచారం మేరకు.. వరికుంటపాడు మండలంలోని తూర్పు బోయమడుగుల ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న లోకసాని వెంగయ్య అనే ఉపాధ్యాయుడు ఇటీవల ఓ గిరిజన విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీనిపై ఆగ్రహించిన తల్లిదండ్రులు ఇదేమని ప్రశ్నించడంతో ఎదురు తిరగడమే గాక%ౌా% ఇనుప రాడ్డుతో దాడి చేసేందుకు ప్రయత్నించాడు. తనతో పెట్టుకుంటే అంతం చూస్తానంటూ హెచ్చరికలు చేశాడు. దీంతో గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఏకమై కామాంధుడైన ఉపాధ్యాయుడు వెంకయ్యకు దేహశుద్ధి చేశారు. గ్రామస్తులు, బాధిత విద్యార్థిని తల్లిదండ్రులు రాడ్డుతో దాడి చేసిన క్రమంలో జరిగిన పరస్పర కొట్లాటలో




ఉపాధ్యాయుడి కారు కూడా ధ్వంసమైంది. దీంతో ఉపాధ్యాయుడు పాఠశాలల గోడదూకి పరారయ్యేందుకు ప్రయత్నించగా స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ%ౌా% కీచకుడుగా మారిన వెంగయ్యను వరికుంటపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉపాధ్యాయుడి ప్రవర్తనపై విచారణ చేస్తున్నట్లు వరికుంటపాడు పోలీసులు తెలిపారు. బుద్ధిగా విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయుడు వెంగయ్యపై గతంలోనూ అనేక ఆరోపణలు ఉన్నాయి. తరచూ స్కూల్‌కి ఎగనామం పెట్టడం, ఇదేమని మండల స్థాయి స్థానిక హెచ్‌ఎం స్థాయి అధికారులు ప్రశ్నిస్తే వారిపై కుల దోషణ కేసులు పెడతామంటూ బెదిరించేవాడని గ్రామస్తులు చెబుతున్నారు. గతంలోనూ ఈ ఉపాధ్యాయుడు పనిచేసిన పాఠశాలలో ఇలాంటి సంఘటనలు చాలానే జరిగాయని కొందరు ఉపాధ్యాయులు సైతం చెబుతున్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న తూర్పు బోయమడుగుల పాఠశాలలోనూ ఓ విద్యార్థి పట్ల అసభ్యకరంగా అనుచితంగా తరచుగా ప్రవర్తిస్తుండడంతో ప్రశ్నించేందుకు వచ్చిన తోటి తల్లిదండ్రుల పట్ల దురుసుగా మాట్లాడుతూ, రాడ్డుతో దాడి చేయబోగా తల్లిదండ్రులు ఎదురుదాడి చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

### ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు...

# BV పట్టాభిరామ్ కన్నుమూత..!

**ప్రముఖ వ్యక్తిత్వవికాస నిపుణులు డాక్టర్ పట్టాభి రామ్ (75) గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం (జూన్ 30) రాత్రి 9.45 గంటలకు తుది శ్వాస విడిచారు. ఇంద్రజాలకుడిగా (మెజీషియన్) తన ప్రయాణాన్ని ప్రారంభించి, కెరీర్‌లో అంచలంచెలుగా ఎదిగారు. ఆయన తన జీవితకాలంలో అనేక బెస్ట్ సెల్లింగ్ మోటివేషనల్ పుస్తకాలను రచించారు. యువతకు లెక్కకుమించి మోటివేషన్ స్పీచ్‌లు ఇచ్చారు..**

ప్రఖ్యాత హిప్నాటిస్ట్, సైకాలజిస్ట్, వ్యక్తిత్వవికాస నిపుణులు డాక్టర్ పట్టాభి రామ్ (75) గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం (జూన్ 30) రాత్రి 9.45 గంటలకు




గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. ఇంద్రజాలకుడిగా (మెజీషియన్) తన ప్రయాణాన్ని ప్రారంభించి, కెరీర్‌లో అంచలంచెలుగా ఎదిగారు. ఆయన తన జీవితకాలంలో అనేక బెస్ట్ సెల్లింగ్ మోటివేషనల్ పుస్తకాలను రచించారు. యువతకు లెక్కకుమించి మోటివేషన్ స్పీచ్‌లు ఇచ్చారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత కోసం ఆయన అహోరాత్రులు కష్టించారు. సానుకూల ఆలోచనలను రేకెత్తించడానికి, ప్రేరేపించడానికి, జీవిత సవాళ్లను అధిగమించి ఉన్నతంగా ఎదగడం.. వంటి ఎన్నో అంశాలను సృజించి ఎంతో మందికి జీవితంపై ఆశలను చిగురింపజేశారు. డాక్టర్ పట్టాభి రామ్ భౌతికకాయాన్ని జూలై 2వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఖైరతాబాద్‌లోని ఆయన నివాసంలో సందర్శనార్థం ఉంచుతారు. ఆయన అంత్యక్రియలు జూలై 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు మహాప్రస్థానంలో జరుగుతాయి. పట్టాభిరామ్కు భార్య జయ, కొడుకు ప్రశాంత్ ఉన్నారు. కాగా బీవీ పట్టాభిరామ్ పూర్తి పేరు.. భావరాజు వేంకట పట్టాభిరామ్. ఆయన స్వస్థలం తూర్పుగోదావరి. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రావ్ సాహెబ్ భావరాజు సత్యనారాయణ 15 మంది సంతానంలో ఒకరు. పట్టాభిరామ్ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు, హిప్నాటిస్టు, మెజీషియన్‌గా మాత్రమేకాదు ఆయన నటుడు కూడా. తెలుగు, ఇంగ్లీషు, కన్నడ, తమిళ భాషల్లో ఎన్నో మోటివేషనల్ పుస్తకాలు రాశారు. దూరదర్శన్‌లో అనేక మేజిక్ షోలు ఇచ్చారు. 1990లలో పలు పత్రికలో 'బాలలకు బంగారుబాట', బాలజ్యోతి అనే బాలల పత్రికలో 'మాయావిజ్ఞానం' పేరిట వ్యాసాలు రాశారు. పట్టాభిరామ్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. ఆ తర్వాత సైకాలజీ, ఫిలాసఫీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లలో డిగ్రీలు చేశారు. గైడెన్స్, కౌన్సిలింగ్, జర్నలిజంలో పీజీ డిప్లమా కోర్సులు సైతం చేశారు. మానసిక శాస్త్రం, ఫిలాసఫీ గైడెన్స్ కౌన్సెలింగ్, హిప్నోథెరపీలలో అమెరికా నుంచి పోస్ట్‌గ్రాడ్యుయేట్ పట్టా తీసుకున్నారు. వ్యక్తిత్వవికాసం, సెల్ఫ్ హిప్నాటిజం వంటి అంశాలపై భారత్‌తోపాటు అమెరికా, ఆస్ట్రేలియా, మలేషియా, థాయ్‌లాండ్, సింగపూర్, అరబ్ వంటి దేశవిదేశాల్లో వర్క్‌షాప్‌లు నిర్వహించారు. హిప్నోసిస్‌పై ఆయన చేసిన కృషికిగానూ 1983లో ఫ్లోరిడా యూనివర్సిటీ డాక్టరేట్ ఇచ్చి గౌరవించింది.

# మంత్రి లోకేష్ మంచి మనసు..

### చిన్నారి లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు రూ.15 లక్షల సాయం!

**పుట్టకతోనే లివర్ సమస్యతో బాధపడుతున్న ఆరు నెలల చిన్నారికి వైద్యసాయం అందించి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రాణాలు నిలిపారు. చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన గజ్జల దీపూ నాయుడు అనే చిన్నారి పుట్టకతోనే లివర్ సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. దీంతో మెరుగైన వైద్యం కోసం తల్లిదండ్రులు..**

**అమరావతి :** కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానంటూ అండగా నిలుస్తున్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. పుట్టకతోనే లివర్ సమస్యతో బాధపడుతున్న ఆరు నెలల చిన్నారికి వైద్యసాయం అందించి ప్రాణాలు నిలిపారు. చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన గజ్జల దీపూ నాయుడు అనే చిన్నారి పుట్టకతోనే లివర్ సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. దీంతో మెరుగైన వైద్యం కోసం తల్లిదండ్రులు ప్రైవేటు ఆసుపత్రిని సంప్రదించారు. లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయాలని, ఇందుకు రూ.20 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. పౌల్ట్రీ ఫామ్‌లో పనిచేసే చిన్నారి తండ్రి జగదీష్ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో ఆర్థికసాయం కోసం మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాను కలిశాడు. దీంతో వైద్యఖర్చులకు గాను రూ.10లక్షల వరకు ఎల్ వోసీ మంజూరుచేయడం జరిగింది. అయితే లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ కు అధికమొత్తం అవసరం కావడంతో చిన్నారి తల్లిదండ్రులు మంత్రి లోకేష్‌ను కలిసి తన గోడు విన్నవించారు. దీంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్యసాయాన్ని రూ.15 లక్షల వరకు పెంచి ఎల్‌వోసీ మంజూరు చేయడం జరిగింది. ఆపదలో ఉన్నవారిని వెంటనే కలుసుకుని సాయం అందజేయడం గొప్ప విషయమని, ఒక్కరోజులోనే స్పందించి చిన్నారికి అండగా నిలవడం పట్ల మంత్రి నారా లోకేష్ కు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## రైల్వే ప్రయాణీకులకు ఇక పండుగే.. అన్ని సర్వీసులకు ఒకే యాప్..

**ప్రయాణీకులకు తమ సేవలను మరింత సౌలభ్యంగా అందించేందుకు రైల్వేశాఖ సరికొత్త యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే RAIL ONE యాప్. రైలుకు సంబంధించిన అన్ని ఫీచర్లు ఇక్కడ అందుబాటులో ఉంటాయి. మరి ఆ యాప్ ఏంటి.?**



ఇకపై రైల్వే టికెట్ బుకింగ్ కోసం ఒక యాప్, రైలులో భోజనం కోసం మరో యాప్, రైలు రన్నింగ్ స్టేటస్ లేదా PNR స్టేటస్ తెలుసుకోవడానికి ఇంకో యాప్ ఉపయోగించాల్సిన అవసరం లేదు. అన్ని సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తూ రైల్వే శాఖ సరికొత్త యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. దాని పేరు 'రైల్ వన్'. కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ ఈ యాప్‌ను ప్రారంభించారు. RailOne యాప్‌ను ఆండ్రాయిన్ ఫోన్ వినియోగదారులు Google Play Store నుంచి, ఐఫోన్ వినియోగదారులు Apple App Store నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. రైల్వేకు సంబంధించిన అన్ని సేవలను ఇందులో సమ్మిళితం చేసినందున ఇది రైల్వే సూపర్ యాప్ అని రైల్వే మంత్రి అభివర్ణించారు. ఇది భారతీయ రైల్వే అందించే అన్ని డిజిటల్ సేవలను ఒకే ప్లాట్‌ఫామ్‌పై అందిస్తుంది. ఇందులో టికెట్ బుకింగ్, రైలు స్థితి, ప్లాట్‌ఫామ్ టికెట్, ఫుడ్ ఆర్డర్‌తో పాటు ఫిర్యాదులను దాఖలు చేయడం వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఇన్నాళ్లుగా ఒక్కో సేవ కోసం ఒక్కో యాప్ ఉపయోగించాల్సిన పరిస్థితిని ఈ యాప్ తొలగిస్తుంది. ప్రయాణికుడి విలువైన సమయాన్ని, ప్రయాసను ఆదా చేయడం ద్వారా ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తుంది. RailOne యాప్‌ను సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (CRIS) అభివృద్ధి చేసింది. దీన్ని IRCTC సర్వర్‌తో అనుసంధించారు. తద్వారా రైల్వే టికెట్ బుకింగ్‌తో పాటు IRCTC అందించే ఇతర సేవలన్నీ పొందవచ్చు. బ్యాంకింగ్ సేవలు, ఈ-కామర్స్ సేవలను అందించే యాప్‌ల మాదిరిగా ఈ యాప్ సురక్షిత లాగిన్ కోసం m-PIN వెసులుబాటును అందిస్తుంది. తద్వారా వినియోగదారుల సమాచారాన్ని సురక్షితంగా ఉంచుతుంది.

# సచివాలయ సిబ్బందికి ఘనంగా వీడ్కోలు

**పాకాల, జూలై 01 (పల్లె సాక్షి ప్రతినిధి):** తిరుపతి జిల్లా పాకాల మండలం కావలివారిపల్లి గ్రామ పంచాయతీ సచివాలయం నుంచి బదిలీ అవుతున్న సచివాలయ



సిబ్బందికి గ్రామ పంచాయతీ సర్పంచ్ పి.చెంగలరాయులు ఘనంగా శాలువా కప్పి స్వీట్స్ పంచి సన్మానించి వీడ్కోలు పలికారు. పంచాయతీ సెక్రెటరీ బషీరా మాట్లాడుతూ తాము బాధపడుతూ ఉన్నామని కావలివారిపల్లి గ్రామంలో ప్రతి ఒక్కరూ మాకు సహకరించారని అందరికీ సేవలందించామన్నారు. మమ్మల్ని మీ కుటుంబ సభ్యులుగా చూసినందుకు గ్రామస్థులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### కార్మికులకు స్పష్టమైన హామీ ఇచ్చి సమ్మె విరమింపజేసిన

# శాసనసభ్యులు ఎం. షాజహాన్ బాషా

**మదనపల్లె, జూలై:1, (పల్లె సాక్షి జిల్లా ప్రతినిధి:కలకడ వేణుగోపాల్)** మంగళవారం ఉదయం మదనపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట గత నెల రోజులుగా మున్సిపల్



కార్మికులు చేస్తున్న సమ్మెను మదనపల్లి శాసనసభ్యులు ఎం. షాజహాన్ బాషా గారు ప్రత్యక్షంగా సందర్శించారు. సమ్మె లో పాల్గొంటున్న యూనియన్ నాయకులతో మాట్లాడిన ఆయన, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తక్షణమే త్రాగునీరు, వీధిదీపాలు, కరెంటు వంటి మౌలిక సదుపాయాలు అందించాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మీరు ఏవైనా సమస్యలతో సమ్మె చేస్తుంటే, నేను వ్యక్తిగతంగా మీ డిమాండ్ లను ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి వద్దకు తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను. కానీ ప్రజలకు అవసరమైన సదుపాయాలు నిలిపివేయడం తగదు. ఇది సామాన్యులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తుంది," అని అన్నారు. ఈ సమావేశంలో మదనపల్లె మునిసిపల్ కమిషనర్ ప్రమీల గారు, డీఈ, టీడీపీ నాయకులు మరియు యూనియన్ నాయకులు పాల్గొన్నారు. అందరూ కలిసి సమస్యను చర్చించగా, కార్మికులు తమ సమస్యలను శాసనసభ్యులకు వివరించారు. ఎం. షాజహాన్ బాషా వాటిని ధ్యానంగా విని, తక్షణమే అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కె.చెంగారెడ్డి

**వెదురుకుప్పం జూలై 1 (పల్లె సాక్షి ప్రతినిధి) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కె చెంగారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు చిత్తూరు జిల్లా భారతీయ






జనతా పార్టీ అధ్యక్షులు తెలిపారు. వెదురుకుప్పం మండలం సోమేంద్రపురం గ్రామా నికి చెందిన %న%. చెంగా రెడ్డి కార్యకర్త స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఎదిగారు. ప్రస్తుతం ఈయన బిజెపి రాష్ట్రస్థాయి కార్యవర్గ సభ్యులుగా ఎంపిక కావడం పట్ల వెదురుకుప్పం మండలంలోని పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు పార్టీ కోసం అహర్నిశలు చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పదవి దక్కిందని వెదురుకుప్పం మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బోడి రెడ్డి అశోక్ రెడ్డి తెలిపారు. చెంగారెడ్డి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన వారిలో వెదురు కుప్పం అధ్యక్షులు %దీ%. అశోక్ రెడ్డి , మాజీ కౌన్సిల్ మెంబర్ %దీ%.హనుమంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు సోమశేఖర్ రాజు, మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు బాలాజీ రెడ్డి మరియు గోపి, సోషల్ మీడియా ఇంచార్జ్, యువ మోర్చా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి వివిధ మోర్చాల వాళ్లు బిజెపి కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెంగారెడ్డికి ఘన సన్మానం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నూతనంగా ఎంపిక కాబడిన కే చెంగారెడ్డిని వెదురుకుప్పం మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోడి రెడ్డి అశోక్ రెడ్డి అలాగే మాజీ కౌన్సిల్ సభ్యులు బోడి రెడ్డి హనుమంత రెడ్డి లు పుష్పగుచ్చం సమర్పించి దృశ్యాలతో ఘనంగా సన్మానించారు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుని కలిసిన వెదురుకుప్పం

# మండల బిజెపి నాయకులు

**వెదురుకుప్పం జూలై 01 (పల్లె సాక్షి ప్రతినిధి):** బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన P V N మాధవ్ ను విజయవాడ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వెదురు



కుప్పం మండలం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ను కలిసిన వారిలో వెదురు కుప్పం మండల అధ్యక్షుడు బి అశోక్ రెడ్డి , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కే చెంగారెడ్డి , సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డిలు ఉన్నారు. నూతన రాష్ట్ర బిజెపి అధ్యక్షునికి వీరు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు

### దౌర్జన్యంగా మామిడి చెట్ల నరికివేతపై

# పోలీసులకు పిర్యాదు

**పెనుమూరు, జూలై 01 (పల్లె సాక్షి ప్రతినిధి):-** పక్వానికి వచ్చిన మామిడి చెట్లను



దౌర్జన్యంగా నరికివేసిన ఘటన మండలంలోని వడ్డిగుడిసెలు గ్రామంలో చోటుచేసుకుంది. మండలంలోని కలవగుంట రెవెన్యూ గ్రామ పరిధిలో వడ్డిగుడిసెలు గ్రామానికి చెందిన చిన్నబ్బ కుమారుడు జయచంద్రకు 1.50 ఎకరాల పొలం ఉండగా, ఈ పొలంలో 250 మామిడి మొక్కలు నాటి, పెంచుకుంటున్నామని, అయితే సోమవారం రాత్రి సమయంలో ఆ మొక్కలను మా గ్రామానికి చెందిన గోవిందు, చిన్నక్క, హేమంతు, చక్రపాణి, సుబ్రహ్మణ్యం లు నరికి వేశారని జయచంద్ర కుటుంబ సభ్యులు బోరున విలపించారు.ఈ విషయమై పెనుమూరు పోలీస్ స్టేషన్ లో మంగళవారం బాధితుని సోదరి కుమారి పిర్యాదు చేశారు.దీనిపై ఎస్సై రామచంద్రయ్య స్పందిస్తూ తహసీల్దార్ తో సంప్రదించి,చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మనం ప్రజల్లోనే ఉందాం: ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేద్దాం,,,కూటమి ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజానికానికి తెలియజేద్దాం..ప్రతిపక్షాలు చేసే విమర్శలను తిప్పికొడదాం**

**ఐక్యంగా పనిచేద్దాం... 2029లో పార్టీని మళ్ళీ గెలిపించుకుందాం.....టిడిపి శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ,ఎమ్మెల్యే గురజాల**

**టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సహాయ నిధికి 50 లక్షల ప్రకటించిన ఎంపీ, ఎమ్మెల్యేలు...హర్షం వ్యక్తం చేసిన తెలుగు తమ్ముళ్లు**

**చిత్తూరు జూలై 01 (పల్లె సాక్షి ప్రతినిధి):** మనం ప్రజల్లోనే ఉందాం... కూటమి ప్రభుత్వం చేసే మంచి పనుల గురించి ప్రజలకు తెలియజేద్దాం... , ప్రతిపక్షాలు చేసే విమర్శలను తిప్పికొడదాం..., రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా పార్టీని బలోపేతం చేద్దాం.. ఐక్యంగా పనిచేసి,.. 2029 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని మళ్లీ గెలిపించుకుందాం... మంటూ.... తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను చైతన్య పరచడంతో పాటు, వారికి దిశా నిర్దేశం చేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్... చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇన్చార్జులు, సీనియర్ టీడీపీ నేతల సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు పార్లమెంటు టిడిపి జిల్లా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్ , చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ , మాజీ ఎమ్మెల్సీ దొరబాబు , చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత , మాజీ ఎమ్మెల్యే ఏం.యస్ మనోహర్, తెలుగు దేశం పార్టీ నాయకులు చంద్రప్రకాష్, కాజూరి బాలాజీ, కార్పోరేటర్ అశోక్ కుమార్ అబ్జర్వర్లు రాంప్రసాద్ రెడ్డి, శ్రీధర్ వర్మ, సునీల్ కుమార్, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కోసం పనిచేసిన తెలుగు తమ్ముళ్లకు బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జులు,



క్లస్టర్ ఇన్చార్జులుగా ఎంపిక చేసి.., ఆ వివరాలను షీల్డ్ కవర్లో టీడీపీ అధిష్టానానికి పంపుతున్నట్లు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల పార్టీ నాయకులు, కార్యకర్తలకు తెలియజేశారు. పార్టీ ఆదేశాలే తామందరికి సిరోధార్యమని ఉద్ఘాటించారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ క్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, తాను చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సహాయ నిధికి 50 లక్షలు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ ప్రకటించారు. అలాగే టిడిపి సీనియర్ నేత చంద్ర ప్రకాష్ చిత్తూరు జిల్లా టిడిపి కార్యకర్తల సహాయనిధికి పది లక్షల రూపాయలను ఇస్తున్నట్లు తెలియజేశారు. దీంతో పార్టీ శ్రేణులంతా హర్ష వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులకు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల టిడిపి నాయకులు, కార్యకర్తలకు భరోసాని ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే తాము టిడిపి చిత్తూరు జిల్లా కార్యకర్తల సహాయ నిధిని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఇకనుంచి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రజల్లోనే ఉండి.., రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని కోరి, కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను ప్రజలకు తెలియజేద్దామంటూ వారు పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన ప్రతి పని గురించి ప్రజలకు తెలియజేద్దామన్నారు. అదే సమయంలో వైకాపా అనుసరిస్తున్న కుట్ర రాజకీయాలను తిప్పి కొట్టడంతో పాటు, ఆ పార్టీ నిజస్వరూపాన్ని జిల్లా ప్రజలకు తెలియజేయాలన్నారు.

## పదవి విరమణ పొందిన ఏఎస్ఐకి ఘన సన్మానం

**వెదురుకుప్పం, జూన్ 30(పల్లె సాక్షి - ప్రతినిధి ):** వెదురుకుప్పం మండలం పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా పనిచేస్తూ ఆదివారం పదవి విరమణ పొందిన సుబ్రమణ్యం



నాయుడును ఎస్సై వెంకట సుబ్బయ్యను శాలువ కప్పి, మిఠాయిలు తినిపించి, బహుమ తులు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనను పోలీసు వాహనంలో ఇంటికి సాగనంపుతూ సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో 1989లో కానిస్టేబుల్ గా ఉద్యోగంలో చేరి సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో సేవలందిస్తూ ఏఎస్ఐ స్థాయికి చేరిన అతనిని అభినందించారు. దాదాపు 36 ఏళ్లు పోలీస్ శాఖలో పనిచేశానని, సమస్యలతో వచ్చిన ప్రజలకు న్యాయం జరిగేటట్లు చూశానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్ సుబ్బయ్య, భరత్, గణేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా స్వర్గీయ కొర్రపాటి రాములమ్మ

# జయంతి వేడుకలు

**నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ**

**గూడూరు,జూన్01(పల్లె సాక్షి ప్రతినిధి)** రవాణా శాఖ జిల్లా అధికారి కొర్రపాటి మురళీ మోహన్, కొర్రపాటి మునీంద్ర ప్రసాద్ ల మాతృమూర్తి కొర్రపాటి రాములమ్మ జయంతి





వేడుకలు మంగళ వారం గూడూరులోని నరసింగ రావు పేటలో ఘనంగా నిర్వహించారు.వారి కుటుంబ అభిమాని,బీజేపి యువమోర్చ పట్టణ అధ్యక్షులు చీకోలు శివకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి బిజీపీ సీనియర్ నాయకులు, మాజీ పట్టణ అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణమ నాయుడు, అధ్యాపకులు బొమ్మిడి రామ్మోహన్ లు ముఖ్య అతిధులుగా విచ్చేయగా ముందుగా స్వర్గీయ కొర్రపాటి రాములమ్మ గారికి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి మహిళలకు స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు.ముఖ్య అతిధులు బాలకృష్ణమ నాయుడు, బొమ్మిడి రామ్మోహన్ ల చేతుల మీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు బాలకృష్ణమ నాయుడు మాట్లాడుతూ కొర్రపాటి మురళీ మోహన్, కొర్రపాటి మునీంద్ర ప్రసాద్ లు తమ మాతృమూర్తి కొర్రపాటి రాములమ్మ జ్ఞాపకార్థం విరివిగా పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం ఆదర్శనీయం అన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు శివ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పి.చిరంజీవి, టి.శ్రీనివాసులు, కే.మధుసూదన్, పద్మ, పోలమ్మ, చెన్నమ్మ, షేక్ మస్తానమ్మ, పవన్, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

### దక్షతకు మారుపేరు

# ఏపీ సీఎం చంద్రబాబు

**: ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**ఏడాదిలోనే సుపరిపాలనకు తొలి అడుగేసిన కూటమి ప్రభుత్వం..అందుకే మాది మించి ప్రభుత్వం...**

**పింఛన్ల పంపిణీ పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు జూలై 01(పల్లె సాక్షి చీఫ్/టి. రూప సుందర్ రెడ్డి):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దక్షతతోనే ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం సూపరిపాలనకు తొలి అడుగేసిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ కొనియాడారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువచేసి, ప్రశంస లందుకుంటోందని వారు తెలిపారు. అందుకే మాది ప్రజల మెచ్చిన మంచి ప్రభుత్వమన్నారు. మంగళవారం



చిత్తూరులోని సి యం కె రోడ్డు, కె.ఆర్.పల్లిలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్.. పాల్గొన్నారు. వృద్ధులు, ప్రత్యేక ప్రతిభావంతులు, ఒంటరి మహిళలు, కిడ్నీ బాధితులకు పింఛన్లను పంపిణీ చేశారు. ప్రజా శ్రేయస్సే పరమావధిగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వం.., ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల మాట్లాడుతూ.... రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏ ప్రభుత్వం చేయలేని పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు సంయుక్త ఆధ్వర్యంలో కొనసాగడం శుభపరిణామం అన్నారు. పేదలు లేని సమాజ స్థాపనే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి కోసం సంస్కరణలకు శ్రీకారం చుట్టి..,,ఏడాదిలోనే అద్భుతమైన వృద్ధిని వృద్ధిరేటును సాధించడం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షత, చిత్తశుద్ధికి నిదర్శనం అని కొనియాడారు

## నరసింహా యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శివా యాదవ్

**తిరుపతి జూలై 01(పల్లె సాక్షి ప్రతినిధి):** రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ మరియు తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ అన్న జన్మదినం సందర్భంగా చిగురువాడ టీడీపీ నాయకులు,శ్రీకృష్ణ ఆలయ ధర్మకర్త వార్తాల శివాయాదవ్ ,గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు వార్తాల నాగరాజ యాదవ్ , రుద్రయ్య, బాబి యాదవ్ తదితరులు మంగళవారం వారి నివాసంలో కలిసి పుష్ప గుచ్చం అందజేసి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శు



భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శివా యాదవ్ మాట్లాడుతూ నరసింహా యాదవ్ అన్నగారు ఆ దేవ దేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి,శ్రీ పద్మావతి అమ్మవారి ఆశీస్సులతో నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యాలతో ,సుఖ సంతోషాలతో జీవించాలని,మరెన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

**అన్నమయ్య జిల్లా కేంద్రం, రాయచోటి, జూలై:1, ( పల్లె సాక్షి జిల్లా ప్రతినిధి:** మంగళవారం అన్నమయ్య జిల్లా, రాయచోటి లోని పోలీసు జిల్లా కేంద్రం లో జూన్ నెలలో పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసు అధికారులను ఘనంగా సన్మానిస్తూ, జిల్లాకేంద్రం రాయచోటిలోని పోలీసు సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్., ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన అధికారులు: పి. రెడ్డయ్య (ఎస్ఐ, జిల్లా క్రైమ్ బ్రాంచ్), పి. శ్రీహరి (ఎస్ఐ, మహిళా పోలీస్ స్టేషన్), బి. గణపతి (ఏ.ఎస్.ఐ, మదనపల్లి 1వ పట్టణ పోలీస్ స్టేషన్), ఎస్. గౌస్ మొహిద్దిన్ (ఏ.ఎస్.ఐ, ఆర్మ్డ్ రిజర్వ్), ఏ. శంకరయ్య (హెడ్ కానిస్టేబుల్, మన్నూరు పోలీస్ స్టేషన్) లు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "మీ సేవలు చిరస్మరణీయంగా ఉంటాయి. మీరు 36%-%41 సంవత్సరాల పాటు పోలీసు శాఖకు అంకితభావంతో సేవలందించారు. అప్పటి సౌకర్యాలేమీ లేని రోజుల్లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ పోలీసు విధులను నిబద్ధతతో




నిర్వహించారు. ఇది ఒక గొప్ప విషయమేగానీ, సాధారణంగా చెప్పలేం. మీ భార్యలు, కుటుంబ సభ్యుల సహకారం లేని దిశగా ఇది సాధ్యం కాలేదు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) .యం. వెంకటాద్రి, రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్., మదనపల్లి డిఎస్పీ ఎస్. మహేంద్ర, రాయచోటి డిఎస్పీ . ఎం.ఆర్. కృష్ణమో హన్, ఏఆర్ డిఎస్పీ యం. శ్రీనివాసులు, ఇతర అధికారులు, రిటైర్డ్ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన అధికారులు తమను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు.

పల్లె సాక్షి
APTEL 2022 / 16109
pallesakshi2022@gmail.com
బుధవారం 02 జూలై, 2025

# క్షయ వ్యాధిపై అవగాహన

**కొత్తచెరువు** : కొత్తచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో క్షయ వ్యాధిపై డిటిసి సూపర్వైజర్ హబీబ్ భాషా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం




నిర్వహించారు. క్షయ వ్యాధి పట్ల ఎవరు నిర్లక్ష్యము చేయరాదని, ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండవలెనని ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ పడడము, ఛాతిలో నొప్పి ఉండడము, ఉదయము సాయంత్రము జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించవలెనని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము , పౌష్టికారము కొరకు రూ 6000 ఇచ్చేదరని, క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి సి వై టి బి పరీక్షలు నిర్వహిస్తారని, వ్యక్తి గత శుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరడమైనది ఈ కార్యక్రమములో డాక్టర్ సత్యవతి, రంగమ్మ వైద్య సిబ్బంది సబిహ సంధ్య ఆశ వర్కర్లు లీలావతి సుమలత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల పనులు

# వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్

**పుట్టపర్తి** : జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి పెండింగులో ఉన్న భూసేకరణ





పనులను త్వరితగతిన పూర్తి చేసి, ఎన్ హెచ్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ సంబంధి ,త శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎన్.హెచ్ 342 , ఎన్ హెచ్ 716 జి , ఏన్. హెచ్. 544 జి జాతీయ రహదారులు, వివిధ భూ సేకరణ సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో కలసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాల్లో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేసే ప్రక్రియలో భాగంగా రహదారులను విస్తృత పరిచి.. రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోంద న్నారు. అందులో భాగంగా.. జిల్లా మీదుగా వెళ్తున్న జాతీయ రహదారుల నిర్మాణం, వాటి అభివృద్ధికి అదనంగా చేపడుతున్న భూసేకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఫారెస్ట్, పర్యావరణ, కోర్టు సంబందిత అంశాలు, అభ్యంతరాలు ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా అన్ని రెవెన్యూ డివిజన్ల పరిధిలోని.. ఆయా ఆర్డీవోలు భూసేకరణ పెండింగ్ పనులను పునః పరిశీలించి వచ్చే సమావేశంలో సాధ్యాసాధ్యాల నివేదికలను సమర్పించాలన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించి జిల్లా పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. NH 342: ప్యాకేజీ బుక్కపట్నం మండలం బుచ్చైగారిపల్లి భూ సేకరణకు సంబంధించిన పనులపై సమీక్షించారు. ముదిగుబ్బ మండలం దొరిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల గోడ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్యాకేజీ 2:పుట్టపర్తి మండలం అమగొండ పాళం గ్రామం ప్రజల సంబంధించిన పెండింగ్ బిల్లుల పై సమీక్షించారు. ఎలాంటి పెండింగ్లో లేకుండా సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉన్నచో భారత జాతీయ రహదారుల అథారిటీ వారు సంబంధిత తహసీల్దార్ లతో మరియు రెవెన్యూ డివిజన్ అధికారులతో సమన్వయ సహకారం చేసుకుంటూ వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి, కదిరి, ధర్మవరం ఆర్డీవోలు సువర్ణ, వీవీఎస్ శర్మ, మహేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్ హెచ్ వెంకట సుబ్బయ్య, ఎన్ హెచ్ ఎ ఐ, పిడి బి అశోక్ కుమార్, మేనేజర్ ముత్యాల రావు, డీఈ గిడ్డయ్య, ఆర్ అండ్ బి డీఈ నాగరాజు, ఏ ఈ టి. కుల్లాయి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


## రూ.200 ఉన్న పింఛన్ ని 4 వేల వరకు చేసింది

# ముఖ్యమంత్రి చంద్రబాబే

### బుక్కచర్ల గ్రామంలో పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత

### పింఛన్ దారుని ఇంట్లో టీ చేసి అందరికీ అందించిన ఎమ్మెల్యే సునీత

**అనంతపురం** – గత ప్రభుత్వానికి.. ఈ ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన తేడాను ప్రజలు గమనించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి



చేశారు. రాప్తాడు మండలం బుక్కచర్ల గ్రామం లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక నాయకు లు, అధికారులతో కలసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేస్తూ.. ప్రతి నెల సచివాలయ సిబ్బంది ఇంటికి వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. 15వేల పింఛన్ అందుకున్న నల్లప్ప ఇంటికి వెళ్లి ఆయన్న పరామర్శించి.. పింఛన్ అందజేశారు. ఆ తర్వాత అతని ఇంట్లోనే ఎమ్మెల్యే సునీత స్వయంగా టీ చేసి.. అందరికీ అందజేశారు. అనంతరం స్థానిక పాఠశాలలో విద్యార్థులకు రాధాకృష్ణ పాఠశాల కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు కొన్ని సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. చెరువులో విద్యుత్ లైన్ ఉందని చెప్పగా.. అది మార్చడానికి అనుమతులు, అంచనాలు సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. నెల రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రెండు వందలు ఉన్న పింఛన్ ను నాలుగు వేలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. గతంలో పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి 5వేలు మాత్రమే ఇచ్చే వారని.. దానిని 15వేలు చేశారన్నారు. ఒక్క రాప్తాడు నియోజకవర్గంలోనే 46వేల 628మందికి ప్రతి నెల 21కోట్ల రూపాయలు పింఛన్లు అందిస్తున్నట్టు చెప్పారు. అలాగే తల్లికి వందనం కింద 40కోట్ల రూపాయలు విద్యార్థుల తల్లుల అకౌంట్లలో జమ చేశారన్నారు. పిల్లలకు 5కోట్లరూపాయల విలువ చేసే విద్యా కానుక కిట్లు అందజేశామన్నారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న ఈ ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు. ఈనెలలో అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తారని.. వచ్చే నెలలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కూడా అమలవుతుందన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మనం ఏం చేశాం.. రానున్న రోజుల్లో ఏం చేయబోతున్నాము, ఇంకా ఎవరికైనా పథకాలు అందలేదా వంటి అన్ని అంశాలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు జాకీ స్థానంలో రేమండ్ ను తీసుకొచ్చామని ఎమ్మెల్యే సునీత తెలిపారు...

## ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తే

# అధిక దిగుబడులు సాధించవచ్చు....!!

### కోసిగి మండల వ్యవసాయ అధికారి యం. వర ప్రసాద్ వెల్లడి

**కోసిగి,జులై,02,టుడే పల్లెసాక్షి** : పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కోసిగి మండల పరిధిలోని ఆర్లబండ గ్రామంలోని రైతు సేవా కేంద్ర పరిధిలో కోసిగి మండల వ్యవసాయ అధికారి యం.వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఖరీఫ్ పంటల సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలగురించి అవగాహనా కార్యక్రమం మరియు క్షేత్ర సందర్శన నిర్వహించటం జరిగింది . మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ కోసం ఎకరాకు 20 చొప్పున నీలం మరియు పసుపు రంగు జిగురు అట్టలు అమర్చుకోవాలన్నారు. తెల్లదోమ మరియు పచ్చదోమ ఆశించకుండా లీటరు నీటికి 5 మిల్లి లీటర్ల వేపనూనె పిచికారీ చేసుకోవాలని తెలిపారు, ఇప్పటికే రసం పీల్చే పురుగులు పైరును ఆశించినట్లయితే ఒక లీటరు నీటికి 1






యం. యల్ ఏసిటమీప్రైడ్ పిచికారీ చెయ్యాలని తెలిపారు.ఉల్లి పైరు ఏపుగా పెరగటానికి లీటరు నీటికి 3 గ్రాముల చెప్పున 13.0.45 పిచికారీ చెయ్యాలని తెలిపారు.వేరుశనగ లో వేరుపురుగు నివారణ కోసం ఎకరాకు 0.5 కెజిల కార్బొఫురన్ 3జి గులిగెలను ఇసుకలో కలిపి పిచికారీ చెయ్యాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బి.మధు, గ్రామ సర్పంచ్ యం.మల్లికార్జున , గ్రామ రైతులు పాల్గొన్నారు..

# సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం

### లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**పుట్టపర్తి** : సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు. మంగళవారం పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండలం తలమర్ల గ్రామంలో





లబ్ధిదారులకు సామాజిక పింఛన్లను జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కొవ్వూరు వెంకటమ్మకు వృద్ధాప్య పింఛన్ రూ.4వేలు విభిన్న ప్రతిభావంతురాలు నాగన్న గారి ఆదెమ్మకు రూ.6 వేలు, పోలియో వ్యాధిగ్రస్తురాలు బుక్కచెర్ల నల్లమ్మకు రూ.15 వేలు కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ లబ్దిదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని, ప్రభుత్వ పథకాల లబ్దిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు ఎంపిపి గాయత్రి దేవి, ఎంపిడివో నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## కష్ట కాలంలో ఆపద్బంధులా టీడీపీ సభ్యత్వం

# ఉపయోగపడుతోంది

### ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అరుణమ్మ కుటుంబం.. ఎమ్మెల్యే పరిటాల సునీత

### ఇటీవల రోడ్డు ప్రమాదంలో టీడీపీ కార్యకర్త అరుణమ్మ మృతి

### టీడీపీ సభ్యత్వం ద్వారా ప్రమాద భీమా 5లక్షలు మంజూరు

**ఆత్మకూరు** కష్ట కాలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు అన్నది ఆపద్బంధులా ఆదుకుంటోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం సింగంపల్లి తండాకు చెందిన ఆదినారాయణ భార్య అరుణమ్మ మే 6న రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కూడేరు – సింగంపల్లి గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె మరణించారు.



అయితే ఆమెకు టీడీపీ సభ్యత్వం ఉండటంతో ప్రమాద భీమా కింద 5లక్షలు మంజూరైంది. అది అరుణమ్మ కుమార్తె స్వాతి పేరుతో డిపాజిట్ చేశారు. ఈనేపథ్యంలో అరుణమ్మ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే పరిటాల సునీతను అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు. తల్లిని కోల్పోయి పుట్టెడు దుఃఖం, కష్టంలో ఉన్న ఆ కుటుంబానికి ఈ 5లక్షల పరిహారం అందిందని ఎమ్మెల్యేకు తెలిపారు. తాము ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పరిటాల సునీతను ఎప్పటికీ మరువలేమన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం.. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇలాంటి సౌకర్యాలతో సభ్యత్వ నమోదును తీసుకొచ్చారన్నారు. అరుణమ్మ ఆరోజు కేవలం వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకోవడం వలన ఆ కుటుంబానికి ఎంతో ఆదరువు లభించిందన్నారు. ఇలాంటి విధానం తీసుకొచ్చినందుకు ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు...

# జులై 2 నుంచి ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుక పోదాం

### నియోజకవర్గంలోని ఆమడ గూరు మండలం కసముద్రం నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం

### ముఖ్యమంత్రి చంద్రబాబు సూపరి పాలనలో కూటమి ప్రభుత్వం తొలి అడుగు...అతి త్వరలో అన్నదాత సుఖీభవ ద్వారా రైతు ఖాతాలోకి డబ్బులు

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**ఓడి చెరువు:** కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో చేసిన మంచినీ ప్రజల్లోకి తీసుకెళ్దా మని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి టీడీపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు . మండలంలోని ఐటిఐ కలశాలలో మంగళ వారం పుట్టపర్తి నియోజవర్గ టీడీపీ కన్వీనర్లు ,క్లస్టర్ ,యూనిట్ ఇన్ ఛార్జ్ లు ,గ్రామ కమిటీ ,బూత్ కమిటీ ,సాధికారత కమిటీ సభ్యులు ,అనుబంధ సంఘాల కమిటీ సభ్యులతో ఏడాదీ పాలనపై కూటమి ప్రభుత్వం జులై 2 నుంచి ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమం పై నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని సగౌరవంగా చెప్పుకొనే మంచి రోజులు వచ్చాయని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఆమడగూరు మండలం కసముద్రం నుంచి బుధవారం ఇంటింటికి ప్రభుత్వం అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం లో ఒక సుపరిపాలనకు తొలి అడుగు అన్నారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మూడు రెట్లు పెంచి ఒకే రోజులో 64 లక్షల కుటుంబాలకు పంపిణీ చేస్తోందని తెలిపారు. అది త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏడాదికి 20000 ఇచ్చే కార్యక్రమంలో భాగంగా తొలి దశలో 7000 రూపాయలు రైతు ఖాతాల్లోకి జమ చేస్తుందని తెలిపారు. దీపం పథకం ద్వారా అర్హత కలిగిన మహిళలు ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తుందన్నారు ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు రూ.5 రూపాయలకే పేదలకు మూడు పూటలా కడుపు నింపేలా నాణ్యమైన భోజనాన్ని





అందిస్తోందని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేపడుతోందని తెలిపారు అంతేకాకుండా మరోవైపు రాష్ట్రంలో అమరావతి రాజధాని, పోలవరం తో పాటు అనేక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపడుతోందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో 193 చెరువులతోపాటు రెండు రిజర్వాయర్లు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు ఇవి కాక పుట్టపర్తిలో నూతన స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు అందుకు స్థలం అవసరమని వాటి సేకరణ కోసం అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కానీ ఎమ్మెల్యేగా ఎన్నికైన అనాతికాలంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం నుంచి ముఖ్యమైన వాటికి జీవోలు తీసుకొచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలను చేపడుతోందని అందుకు ఉదాహరణగా ఈమధ్య సత్యసాయి బాబా 100వ శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ , ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర్ల ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం సత్వరమే పరిష్కారం చూపుతోందనీ పేర్కొన్నారు. రాష్ట్రంలో పుట్టపర్తి నియోజకవర్గం ఆదర్శంగా నిలుపుతామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అందుకు తగినట్లుగా కార్యకర్తలు పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు అంతేకాకుండా ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజలకు దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జులై 2 నుంచి అమడుగూరు మండలం కసముద్రం నుంచి ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు ఒడి చెరువు మండలంలోని కొండక మార్ల పంచాయతీలోని గంగిరెడ్డిపల్లి బీసీ కాలనీలో ఓడి చెరువు ఎస్సీ కాలనీలో గాజుగుంటపల్లి మిట్టపల్లి పంచాయతీల్లో ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేపట్టారు. మల్లాపల్లి లో వాల్మీకి మహర్షి గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ జయచంద్ర మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి తుమ్మల మహబూబ్ బాషా అంజనప్ప ,పీట్ల సుధాకర్ నిజాం ,రాజారెడ్డి, శివారెడ్డి , జాకీర్ , ఆంజనేయులు ,జయచంద్ర రెడ్డి , గంగాధర్ ,సురేష్ , కొండేటి ఈశ్వరయ్య ,బాలకృష్ణారెడ్డి , మండల కన్వీనర్లు గోపాల్ రెడ్డి , మైల్ శివ శంకర్ , సలాం ఖాన్ , రాజారెడ్డి ,ట్రేనర్లు మంజు , వెంకట రమణ , తదితరులు పాల్గొన్నారు

# సహకార సంఘం నూతన చైర్మన్....

# తలారి అంజనేయ ఘన సన్మానం

## మంత్రాలయం టిడిపి ఇన్చార్జి ఎన్ రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన సహకార సంఘం సభ్యులు

### నరవ దంపతులు ఎన్నిక పట్ల హర్షం...

**పెద్దకడుబూరు, జులై 01 (టుడే పల్లెసాక్షి )** పెద్దకడుబూరు మండల సహకార సంఘం చైర్మన్ గానూతనంగా ఎన్ని కైనా మీసేవా ఆంజనేయలు యం. జి.నరసన్న,మోట్రూ రంగస్వామి టిడిపి నాయకులు కలిసి మంగళవారం మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జి బాధ్యులైన ఎన్. రాఘవేంద్ర రెడ్డికి,అలాగే మంత్రాలయం నియోజకవర్గం సొసైటీ అధ్యక్షులుగా రామకృష్ణారెడ్డికి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఎన్నికైన సొసైటీ చైర్మన్ తెలియజేస్తూ సొసైటీ చైర్మన్గా ఎన్నికైన నన్ను ఆదరించి రైతులకు మేలు చేసే విధంగా నన్ను



ఎన్నుకున్నందుకు మా గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. అనంతరం పెద్ద కడుబూరులో స్థానిక నరవ స్వగృహం నందు రాష్ట్ర టిడిపి తెలుగు రైతు అధికారప్రతినిధి ఎన్.రమా కాంత్ రెడ్డికి,టిడిపి తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు నరవ శశిరేఖ కు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. సహర సంఘమును అభివృద్ధిపతములో నడిపించగలరని సన్న,పెద్ద కారు రైతులకు,స్వల్ప,, దీర్ఘకాలిక ఋణాలు మంజూరు చేయించిమా సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి దశలో తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో మల్లికార్జున, కలగట్ల లక్ష్మన్న,కల్లు లక్ష్మన్న, బొగ్గుల నరసన్న,డీలర్ హనుమంతు,ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.రాము,డీలర్ ఆశన్న, డీలర్ ఇమ్మానేయేలు,డీలర్ ఆదాము,తలారి అంజి,చిన్న కడుబూరు టిడిపి నాయకులు, పెద్దకడబూరు గ్రామ టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# ఇది ప్రజా ప్రభుత్వం....

# ప్రజలు మెచ్చిన ప్రభుత్వం

**జవాబుదారీగా ప్రజల కోసం పనిచేస్తాం**

**ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80 శాతం అమలు చేశాం**

**సగర్వంగా ప్రజల ముందుకు వెళ్ళి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చెబుతాం**

**పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**నల్లమాడ** : ఇది ప్రజా ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని నల్లమాడ మండలం వెళ్ళమద్ది పంచాయతీలోని కొత్తపల్లి తండాలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా వృద్ధులు, వితంతు, వికలాంగు లకు పింఛన్లు పంపిణీ చేపట్టారు. నల్లమాడ మండలం లోని కొత్తపల్లి తండా , రెడ్డిపల్లి , కమ్మ వారిపల్లి ,నల్లమాడ ,చౌటకుంట పల్లి, గ్రామాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన మేరకు ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి జవాబుదారీగా పనిచేసేమన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 80% అమలు చేశామన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.3వేలు ఉన్న పెన్షన్ ను 4వేలకు పెంచి ఒకేరోజులో 66 లక్షల కుటుంబాలకు 4400 కోట్లు లబ్ధిదారులకు అందజేస్తోందని తెలిపారు, ఏడాదిలో దీపం పథకం ద్వారా మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు అంతే కాకుండా మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేసే కార్యక్రమాన్ని కూడా చేపట్టామన్నారు త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మొదటి దశ కింద రూ.7వేలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికలకు ముందు టిడిపి మేనిఫెస్టో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్ , డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, కొట్లో మంజూ రెడ్డి, సలాం ఖాన్ , రెడ్డిపల్లి నాయుడు,ఎం రామచంద్ర, రమణారెడ్డి, రమణ,నాగరాజు , పాపారాయుడు , బి కె మంజునాథ రెడ్డి, డి హనుమంత్ రెడ్డి,రషీద్ ఖాన్ , గన్ రెడ్డి , శివారెడ్డి ,అరవింద్, పి అభినయ్ ,తెలుగు మహిళా నాయకురాలు మణి కుమారీ కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్లు పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే

**మడకశిర** : మడకశిర నగర పంచాయతీ పరిధిలోని మాలెరొప్పం గ్రామంలో చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పంపిణీ చేశారు. మంగళవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకార్యక్రమంలలో భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్దకు ఎమ్మెల్యే వెళ్లి, లబ్ధిదారులను పలకరించి పెన్షన్ డబ్బులను అందించారు. అంతేకాక వారితో ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని కూడా అడిగి తెలుసుకున్నారు.వారికి ఉన్న సమస్యలను చెప్పడంతో వాటి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. ప్రజలు ఏమీ అధైర్యపడాల్సిన అవసరం లేదు అనిభరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.




### జులై 4,5,తారీకులలో తలపెట్టిన ధర్నా

# విజయవంతం చేయండి

**: ఏపీపీటీడి ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి:కుంచపు శ్రీనివాసులు**

**పుట్టపర్తి** : ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జూలై 4 5 తారీకుల్లో డిపో ఎదుట వివిధ డిమాండ్లతో కూడిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జివైపి రావు, కుంచపు శ్రీనివాసులు ఓ ప్రకటన విడుదల చేశారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా పలు డిమాండ్లపై ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారన్నారు. వాటిలో ప్రధానంగాముఖ్యమంత్రి వద్దనున్న పదోన్నతుల ఫైలుకు వెంటనే ఆమోదం తెలపాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సొంతంగా సహాయ సహకారాలతో కొనుగోలు చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సిబ్బందితో నడపాలని, ఎలక్ట్రికల్ బస్సుల నిర్వహణ కొరకు డిపో ప్రైవేట్ ఆపరేటర్లకు ప్లీజ్ ఇచ్చే విధానాన్ని విరమించుకోవాలని, ప్రభుత్వం ద్వారా ఇవ్వవలసిన పెండింగ్ డీఏ బకాయిలు, 11వ పిఆర్సి అరియర్స్ 24 నెలల బకాయిలు వెంటనే ఆర్టీసీ ఉద్యోగులకు చెల్లించాలని అలాగే పలు డిమాండ్లపై ఈ ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి కుంచపు శ్రీనివాసులు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

**ఉరవకొండ** : ఉరవకొండ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ 2025బి26 సంవత్సరానికి నూతనముగా పి ఎస్ టీ లు గా ఎన్నికైన లక్ష్మీనారాయణ, కార్యదర్శి వేదమూర్తి, ట్రెజరర్ డా. హర్షవర్ధన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వాసుపత్రి వైద్యులు డా. గంగాధర, డా. అర్జున్, డాక్టర్ హర్షవర్ధన్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్సీ టీ. గణేష్ బాబు,వై. ప్రభాకర్ నాయుడు, సూర్యనారాయణ, కే. బాలచందర్, జయకృష్ణ, నాగేశ్వర్రావు, జీకే శ్రీధర్, జయప్రజాష్, మల్లికార్జున, నజీర్, జబీర్, గంగాధర్, శ్రీరాములు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి**

**ఉరవకొండ** : ప్రతి ఒక్కరూ విరి విరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్





కుమార్,వి. పేర్కొన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు ఉరవకొండ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ తిప్పే నాయక్, బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మరియు ఉరవకొండ మండల ప్రత్యేక అధికారిణి ఖుష్బూ కటోరీ,తహశీల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్ ల లో కలిసి మంగళవారం ఉదయం ఉరవకొండ నియోజకవర్గం,ఉరవకొండ మండలం,వెలిగొండ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం మరియు వెలుగొండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెంచన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా వెలుగొండ గ్రామ సమీపంలో ఉపాధి హామీ పథకం లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని, జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. అనంతరం వెలుగొండ గ్రామంలోని 2025 జులై నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోషా పెంచన్లు పంపిణీ కార్యక్రమం పాల్గొని, పి. గోవిందరాజులు, జి. సిద్ధప్ప, డి. బొజ్జనులకు డిజేబుల్ పెన్షన్లను, పి. వీణమ్మకు వితంతు పెన్షన్ ను, మరియు పి. సుంకమ్మ, జె. పార్వతమ్మలకు ఓల్డ్ ఏజ్ పెన్షన్లు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఇంకా మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, ప్రభుత్వము నుండి ఎలాంటి సహాయం అవసరం కావాలని లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో త్రాగునీటికి చాలా ఇబ్బందిగా ఉందని వారు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే గ్రామంలో నీటి సమస్య రాకుండా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ ఏ ఈని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని రేషన్ షాపు తనిఖీ చేసి ఉమాదేవి అనే మహిళకు రేషన్ బియ్యాన్ని కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం వెలుగొండ గ్రామ పంచాయతీ కి సంభందించి (బృందావనం) చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రం నందు రూ 56,271 తో అదనంగా మూడు చెత్త నింపుటకు తొట్లు నిర్మాణానికి భూమి పూజ చేసి, మొక్కలు నాటారు. ఈ గ్రామంలో లోఎక్కడ కూడా చెట్లు లేవని గ్రామంలోని ప్రజలు అందరు మొక్కలు నాటాలని,మొక్కలు ఎక్కువగా ఉంటే వర్షాలు కురుస్తుయాని, అప్పుడు భూగర్భ జలాలు పెరుగుతాయని ,అందుకోసం అందరూ మొక్కలు నాటి వాటి పెరుగుదలకు బాధ్యత తీసుకోవాలని గ్రామస్థులకు జిల్లా కలెక్టర్ చూచించారు. అనంతరం ఉరవకొండ మండల కేంద్రం చేరుకొన తహశీల్దార్ కార్యాలయంలో ని రికార్డు రూమ్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు, నియోజకవర్గం, మండల ప్రత్యేక అధికారులు,తహశీల్దార్, ఎంపిడిఓ,డ్వామా పి డి,ఏ పి ఓ,గ్రామీణ నీటి సరఫరా ఏ ఈ, పంచాయతీ సెక్రటరీ, మండల స్థాయి అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గం మరియు మండల ప్రత్యేక అధికారులు, క్షేత్రస్థాయిలో పర్యటించి మండల స్థాయి అధికారుల తో సమావేశాలు నిర్వహించాలని ప్రత్యేక అధికారులను ఆదేశించారు.వెలిగొండ గ్రామంలో త్రాగు నీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని గ్రామీణ నీటి సరఫరా ఏ ఈని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో ప్రతి ఇంటికి సోక్ ఫిట్స్ (ఇంకుడు గుంతలు) పామ్ పాండ్స్ ఏర్పాటు చేయాలని, పెద్ద ఎత్తున మొక్కలునాటించాలని డ్వామా పి డి ని ఆదేశించారు. మండల కేంద్రంలో శానిటేషన్ ప్లాన్ కు సంబందించి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని, స్వచ్ఛంద్ర కు సంబంధించి ప్రపోజల్స్ తయ్యారు చేయాలని సంబందించిన అధికారులను ఆదేశించారు. అంతకుముందు వెలిగొండ గ్రామం నందు జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఈరోజు వెలుగొండ గ్రామంలో పేదలకు సేవ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని,ముందుగా ఈ గ్రామంలో పెంచన్లు పొందుతున్న 5 మంది లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి వారిని పరామర్శించి వారికి పింఛన్లు పంపిణీ చేసి వారికి సంక్రాంగా ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలుసుకొని, ఆ కుటుంబాలకు ఇంకా ఏమైనా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలకు అర్హులు ఉంటే వాటికి సంబంధించి అధికారుల కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామస్థులతో కలసి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా,త్రాగు నీటి సౌకర్యాలకు సంబంధించి చర్చించడం జరిగిందని,ఈ గ్రామానికి ప్రభుత్వం ద్వారా వచ్చే పనులంటిని సకాలంలో చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఓ.సుజాత,పంచాయతీ సెక్రటరీ వంశీ, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు,గ్రామ సర్పంచ్ వీరాంజనేయులు, యం పి పి.నరసింహులు, టి డి పి మండల కన్వీనర్ విజయ భాస్కర్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి తల్లి బిడ్డకు సకాలంలో పౌష్టికాహారం అందేలా

# చర్యలు తీసుకోవాలి


**పుట్టపర్తి రూరల్ :** పుట్టిన ప్రతి బిడ్డకు తల్లికి సకాలంలో పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి ఎంపీపీ ఏవి రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం లో పుట్టపర్తి ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపి జయంతి ఆధ్వ ర్యంలో అంగన్వాడీ కార్యకర్తల ప్రాజెక్ట్ స్థాయి సమావేశం నిర్వ హించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా ఎం పీ పీ ఏ వి రమణ రెడ్డి ఎంపీడీఓ, నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎం పీ పీ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు గ్రామం లో ప్రతి ఒక్క, పిల్లలను, తల్లులను పర్యవేక్షించి పోషకాహారలోపం, లేకుండా చూడాలని అనిమియా , బాల్యవివాహాలు, లైంగిక నేరాలు లాంటివి లేకుండా చేయాలని తెలిపారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేసినట్లు అయితే అందరికి మంచి జరుగుతుందని, పుట్టిన ప్రతి బిడ్డ కి ఆధార్ తీయించేలాగా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని తెలిపారు. సీడీపీఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం పనివేళలు పాటించాలని, కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతినెలా 5 వ తేదీ లోపు 0-6 సంవత్సరాల పిల్లలకు బరువులు, ఎత్తులు కరెక్ట్ గా తీయాలని, పోషకాహారాలోపం వున్న పిల్లల ను గుర్తించి వారి తల్లిదండ్రులకి అవగాహన కల్పించి పిల్లలను పోషకాహారాలోపం నుండి సాధారణ స్థాయికి తీసుకుని రావాలని తెలిపారు. ఈ సమావేశం లో పుట్టపర్తి సూపరవైజర్ సుజాత, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల సూపరవైజర్లు పుష్పావతి, రజిత, భారతి, ప్రాజెక్టు స్థాయి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య రంగానికే వన్నెతెంచి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి..

**ప్రముఖ సాహితీవేత్త , భారత రాష్టపతి అవార్డు గ్రహీత , విద్వాన్,**

**డాక్టర్, గానుగపెంట హనుమంతరావు**

**బద్వేలు, జూలై :01: పల్లె సాక్షి ప్రతినిధి :** బద్వేలు పట్టణంలో ప్రముఖ సర్జన్ గా పేరుగాంచిన డాక్టర్ ముడుమాల విష్ణువర్ధన్ రెడ్డి వైద్య రంగానికే వన్నెతెచ్చారని ప్రముఖ సాహితీవేత్త , భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత , విద్వాన్, డాక్టర్, గానుగపెంట హనుమంతరావు పేర్కొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం ఆయనను బద్వేల్ పట్టణంలోని నిర్వాణ వైద్యశాలలో ప్రతిభా పురస్కారంతో సత్కరించారు.అనంతరం హనుమంతరావు మాట్లాడుతూ, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, రోగుల వ్యాధులను గుర్తించి, అ%శీ%దుకు తగ్గట్లుగా వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. గతంలో హైదరాబాదు, బెంగళూరు మొదలగు నగరాలలో ప్రముఖ వైద్యశాలలో పనిచేసిన అనుభవజ్ఞుడని ప్రశంసించారు. బద్వేలులో ఒక మహిళకు కడుపులో 16 కిలోల కణితిని వెలికి తీసి,సురక్షితంగా ఆమెకు ప్రాణం పోశారన్నారు. అందుకు ఫలితంగా ప్రముఖుల ప్రశంసలు పొందడమే కాక, క వయిత్రి మొల్ల సాహితీ పీఠం పక్షాన కలెక్టర్ తో ఘనంగా విష్ణువర్ధన్ రెడ్డి దంపతులను సత్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో కవయిత్రి మొల్ల సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి జీవీ మనోజ్ కుమార్, చెక్కభజన కళాకారుడు డిస్కో నవీన్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

# దోమల ద్వారా వచ్చే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

**బద్వేలు, జూలై : 01: పల్లె సాక్షి ప్రతినిధి :** దోమలు కుట్టడం వివిధ రకాల విష జ్వరాలు వస్తాయని జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిద్ధవటం సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు పేర్కొన్నారు. మంగళవారం అట్లూరు మండలంలోని తంభళ్లగొంది సచివాల పరిధిలోని సోమేశ్వరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, విద్యార్థులకు "జాతీయ డెంగ్యూ దినోత్సవం"సంగర్భంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా మలేరియా , డెంగ్యూ , చికెన్ గుణ్య , బోదకాలు , గురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు, అలాగే , దోమలు కుట్ట కూడదు దోమలు పుట్టకూడదు, పరిసరాలు పరిశుభ్రత, అనే నినాదలతో పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ కె అమీదా బేగం మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి మురళీ కృష్ణ, మాట్లాడుతూ మలేరియా



అనాఫిలిస్ , ఈడీస్, కులెక్స్ ఆడదోమ కాటు వల్ల వస్తుంది అని అన్నారు, దోమల నివారణ పద్ధతులు, దోమలు పుట్టకూడదు అని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి, ప్రతి శుక్రవారం ఫ్రైడే పాటించాలి, అలాగే మురికి గుంటల్లో అబేట్ ద్రావకాన్ని చల్లాలి, అని తెలియజేశారు స్కూల్ పిల్లలకు, టీచర్లు కు దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి మరియు లేప్రసి , సీజనల్ వ్యాధుల భాగంగా నీళ్ళ వ్యాధుల, గాలి ద్వారా, కిటకముల గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బి సుబ్రహ్మణ్యం ఎం పి హెచ్ ఓ, ఎస్ కె రజియా సుల్తానా, హెచ్ వి, పి నాగేశ్వరరావు ఆరోగ్య కార్యకర్త, మరియు ఏఎన్ఎం ,యు శ్యామల దేవి ఆరోగ్య కార్యకర్తలు, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ప్రేమ కుమారి, ఉపాధ్యాలు, ఆశాలు పాల్గొన్నారు.

## దేవనకొండ నూతన ఎంపీడీవోగా...
# బాధ్యతలు తీసుకున్న ఎస్.జ్యోతి

**టుడే పల్లె సాక్షి న్యూస్ :- దేవనకొండ, జూలై 1 :** దేవనకొండ మండలానికి నూతన ఎంపీడీవో గా బాధ్యతలు తీసుకున్న శ్రీమతి ఎస్ జ్యోతి నీ మర్యాదపూర్వకంగా కలిసిన






టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్ వీరితోపాటు మాజీ జెడ్పిటిసి ఉచిరప్ప మరియు రామా రావు నాయుడు, రాజశేఖర్ గౌడ్, మల్లికార్జున గౌడ్, నాగరాజుగౌడ్, గిడ్డయ్య గౌడ్, దేవేంద్ర గౌడ్, అలారదిన్నె విజయ్, తదితరులు పాల్గొన్నారు...

## నేడు కొన్ని గ్రామాలకు...
# విద్యుత్ నిలుపుదల

**ఏఈ,డి.పవన్ కుమార్**

**బెల్లంకొండ జులై 1,పల్లె సాక్షి,** మండలంలోని మాచయపాలెం ఫిడర్ 11/ కె.వి లైన్ మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు



మాచయపాలెం,న్యూ చిట్యాల చంద్రాజుపాలెం కందిపాడు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారి డి.పవన్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఇది గ్రహించి విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ప్రజల సహకారంతో
# డెంగ్యూ నివారణ

**వైద్యాధికారిణి-దీపిక**

**బెల్లంకొండ జూలై 1,పల్లె సాక్షి,** మండలంలో ప్రజల సహకారంతో డెంగ్యూ నివారణ చేపడతామని చంద్రాజుపాలెం పిహెచ్సి వైద్యాధికారిణి దీపిక తెలిపారు. మంగళవారం



జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా గ్రామంలో ర్యాలీ చేపట్టారు. డెంగ్యూ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో నీటి వృథా అరికట్టడంతో దోమలను వివరించవచ్చు అని తెలియజేశారు. ప్రజలు జ్వరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. ప్రజల సహకారంతో డెంగ్యూ వ్యాధి నివారిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ,మణికుమారి సూపర్వైజర్ భాష వైద్య సిబ్బంది పాల్గొన్నారు. రెండవ వైద్యాధికారి కిరణ్ కుమార్ మన్నెసుల్తాన్ పాలెం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ఓపి ద్వారా చికిత్స అందించారు.

## నారా లోకేష్ ను కలిసిన టీడీపీ బద్వేలు
## మాజీ ఎంపిపి బీరం జయరామి రెడ్డి

**బద్వేలు, జూలై :01: పల్లె సాక్షి ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా, IT శాఖా మంత్రి నారా లోకేష్ ను మంగళవారం టీడీపీ బద్వేలు మాజీ మండల అధ్యక్షుడు బీరం



జయరామి రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పుట్టాయపల్లె పంచాయతీ అభివృద్ధి పనులు, మరియు సగిలేరు పికప్ ఆనకట్ట వల్ల మునిగిన పంట భూములకు నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరం ఉన్న విషయాన్ని మంత్రికి తెలియజేశారు. ఈ అంశంపై నారా లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ, కోర్టు ఆదేశాలను అమలు చేయించి, బాధితులకు నష్టపరిహారం చెల్లించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## మున్సిపల్ కార్మికులు...
# 9న జయప్రదం చేయండి

**ఎమ్మిగనూరు జూలై 1 పల్లె సాక్షి** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాలను రద్దుకై జూలై 9న దేశవ్యాప్త సమ్మెను మున్సిపల్ కార్మికులు జయప్రదం చేయండి మున్సిపల్ కమిషనర్



గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.. ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మున్సిపల్ కార్మికులు జూలై 9న కార్మిక చట్టాలు అమలు చేయడానికి దేశవ్యాప్తంగా జూలై 9న సమ్మెకు సిద్ధం కావాలని సీఐటీయూ మండల కార్యదర్శి బి రాముడు ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కే ఇస్మాయిల్ జి నాగరాజు మాట్లాడుతూ బ్రిటిష్ వారితో పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం 44 ఉన్న చట్టాలను కేవలం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాలను అమలు చేయడానికి ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు రాష్ట్రాలపై ఒత్తిడి చేస్తున్నారని అందువల్ల కనీస వేతన హక్కు చట్టం సభ్య హక్కు చట్టం సామాజిక భద్రత చట్టం ఎనిమిది గంటల పని విధానం హక్కు చట్టం తదితర చట్టాలను కార్మికులు పోరాడి సాధించుకున్నారని ఈ చట్టాలను నరేంద్ర మోడీ గారు రద్దు చేయడం వల్ల కార్మికులకు పూర్తిస్థాయిలో నష్టం జరుగుతుందని తెలిపారు కూటమి ప్రభుత్వం కార్మికుల పట్ల వివక్షత చూపుతూ జూన్ మొదటి వారంలో ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 10 గంటలు మరియు 12 గంటలు పని విధానం చేయాలని అలాగే మహిళా శ్రామికులు కార్మికులు రాత్రి డ్యూటీ చేయాలని కూటమి ప్రభుత్వం మంత్రి మండలి నిర్ణయం చేయడం మహిళా సాధికారతను అవమానించడమేనని సిఐటియు నాయకులు తెలిపారు దేశవ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాల అమలుకై జూలై 9న మున్సిపల్ కార్మికులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు ఈ. కాజా కార్యక్రమంలో కాజా కాజా మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బికేసన్న కే రాజమ్మ జి విక్రం కె కాజా చిన్న బడిసా శివకృష్ణ బి గోవింద్ కిరణ్, ఫకీర్ సాబ్ మల్లికార్జున బీసీలు సరోజం సరోజి తదితరులు పాల్గొన్నారు

## కొమ్ము కుటుంబానికి...
# వైకాపా ఆర్థిక సాయం

**బెల్లంకొండ జులై 1,పల్లె సాక్షి,** మండలంలోని చంద్రాజుపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొమ్ము రాంబాబు తల్లి కొమ్ము కోటమ్మ అనారోగ్యంతో సోమవారం తుది శ్వాస విడిచింది. గ్రామ నాయకుల ద్వారా కోటమ్మ మరణ వార్త తెలుసుకున్న మండల వైకాపా కన్వీనర్ అన్నెపురెడ్డి నర్సిరెడ్డి చరవాణి ద్వారా కొమ్ము రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియ



పరుస్తూ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. స్థానిక వైకాపా నాయకులు కోటమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించి సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కారుమూరి భద్రయ్య బూదాటి మరియదాసు,మండల ఎస్సీ కన్వీనర్ గడ్డిపర్తి చిన్నబాబు ఎస్.టి,సెల్ కన్వీనర్ భూక్య రామాంజనేయులు వైస్ సర్పంచ్ కొడవటి కోటేశ్వరరావు గాదే నర్సిరెడ్డి వైకాపా కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.


# రాజకీయ కక్షతోనే ఇల్లు కూల్చివేత

**కూటమి ప్రభుత్వానికి ఓటమి తప్పదు**

**వైసిపి నాయకుల ఇంటిపై దాడి అమానుషం : ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి**

**బద్వేలు, జూలై :01: పల్లె సాక్షి** కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వైసీపీ కార్యకర్తల పైన నాయకుల పైన రాజకీయ కక్షలతో వివిధ కోణాలతో దాడులు జరుగుతున్నాయని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మంగళవారం బద్వేలు మండలం బయనపల్లెలో ఇటీవల కూల్చివేసిన వైఎస్సార్సీపీ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేవలం కక్షసాధింపు చర్యల్లో భాగంగానే శ్రీకాంత్ రెడ్డి ఇంటిని కూల్చివేశారు అని ఇలాంటి దుశ్చర్యలు బద్వేల్ చరిత్రలోనే ఎన్నడూ జరగలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి పై దృష్టి సారించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఇలాంటి కక్ష సాధింపు చర్యలు చేయరాదని





అన్నారు. శ్రీకాంత్ రెడ్డి కుటుంబం ఎనిమిదేళ్లుగా అక్కడే నివాసం ఉంటుంటే ఇప్పుడు చెరువు భూమి అంటూ కూల్చివేయడం దారుణం అని అన్నారు కేవలం శ్రీకాంత్ రెడ్డి వైఎస్సార్సీపీ వ్యక్తి కావడంతోనే ఇలాంటి కక్షపూరిత చర్యలకు దిగారు అని విమర్శించారు బడి,గుడి వద్దే మద్యం షాపులున్నాయని చెప్తే పట్టించుకోరు, కానీ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని మాత్రం అమలు చేస్తున్నారు అని అన్నారు. 8 సంవత్సరాల క్రితం టిడిపి ప్రభుత్వంలో శ్రీకాంత్ రెడ్డి ఇంటి పక్కనే సిసి రోడ్డు కూడా వేయడం జరిగింది అప్పుడు చెరువుతట్టు అని తెలియదా అని ప్రశ్నించారు. కూటమి రెడ్ బుక్ రాజ్యాంగం రోజు రోజుకీ తారాస్థాయికి చేరుతోంది. రానున్న రోజుల్లో ప్రజలే వారికి తగిన విధంగా బుద్ధి చెప్తారు అనివైఎస్ అవినాష్ రెడ్డి విమర్శించారు

## హైదరాబాద్ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేసిన
# కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి

**కడప బ్యూరో,జూలై, :01బీ పల్లె సాక్షి** మంగళవారం కడపలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో (ఇందిరాభవన్ ) కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ, హైదరాబాద్ సమీపంలోని సిగాచి ఫార్మాస్యూటికల్ యూనిట్లో జరిగిన భారీ పేలుడులో 42 మంది ప్రాణాలు కోల్పోయిన (మరణాల సంఖ్య పెరిగే అవకాశముంది) దుర్ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు తక్షణమే న్యాయం చేయాలని, ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లింపులతో పాటు బాధ్యత వహించాల్సిందిగా ఆమె డిమాండ్ చేశారు. రబీ సీజన్లో ధాన్యం సరఫరా చేసిన 46,000 మంది కౌలు రైతులకు రూ.1000 కోట్ల బకాయిల చెల్లింపులు వెంటనే విడుదల చేయాలి రాష్ట్రవ్యాప్తంగా రబీ సీజన్లో ధాన్యం సరఫరా చేసిన




సుమారు 46,000 మంది కౌలు రైతులకు రూ.1000 కోట్లకు పైగా బకాయిలు ప్రభుత్వం ఇప్పటికీ విడుదల చేయకపోవడం చాలా బాధాకరమని విజయజ్యోతి పేర్కొన్నారు. "విత్తనాల కోసం అప్పులు చేసి, ధాన్యం తాకట్టు పెట్టిన రైతులకు ఇప్పటికీ చెల్లింపులు అందకపోవడం దారుణం. తక్షణమే అన్ని బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో సిరాజుద్దీన్, డి.సి.సి. ఉపాధ్యక్షుడు, విజయ్ కుమార్, సుశీల్ కుమార్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మొయినుద్దీన్, మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మామిళ్ల బాబు, ఎన్.ఎస్.యు.ఐ.జిల్లా అధ్యక్షుడు, పాలెం హరిప్రసాద్ పాల్గొన్నారు.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

# ఉపాధ్యాయులకు సన్మానం

**ఉయ్యాలవాడ, జూలై 1:( టుడే పల్లె సాక్షి)** మండలంలోని మాయలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఇటీవల జరిగిన బదిలీలో



భాగంగా నలుగురు ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో మాధవి, కృష్ణయ్య, సుబ్బారెడ్డి, సంజీవ గౌడ్లను శాలువా కప్పి పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం, అయితే ఎక్కడ విధులు నిర్వహిస్తున్న ఆ పాఠశాలకు మరియు విద్యార్థులకు బోధనాంశాలు చక్కగా బోధించి మన్ననలు పొందితే గుర్తింపు లభిస్తుందని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికల హాస్టల్ వార్డెన్ గిరిజ దేవి

**వెల్దుర్తి జులై 1 పల్లె సాక్షి** వెల్దుర్తి సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ వార్డెన్ గా గిరిజ



దేవి మంగళవారం వెల్దుర్తి హాస్టల్ బాధ్యతలు చేపట్టారు. గిరిజాదేవి కర్నూల్ లో జూనియర్ కాలేజీ హాస్టల్ వార్డెన్ గా పనిచేసేవారు ప్రభుత్వం బదిలీలో భాగంగా వెల్దుర్తికి బాలికలఇంచార్జ్ వార్డెన్ గా బదిలీ చేశారు. ఇక్కడ పనిచేసే వార్డెన్ శైలజ కర్నూల్ బాలికల హాస్టల్ కు బదిలీ పై వెళ్లారు.

# ప్రపంచ వ్యవసాయ దినోత్సవం

**వెల్దుర్తి జూలై 1 పల్లె సాక్షి ) :** జూలై 1 ప్రపంచ వ్యవసాయ దినోత్సవం వ్యవసాయం లేని రాజ్యం లేదు దేశానికి వ్యవసాయమే ముఖ్యం వ్యవసాయం చేస్తేనే మనకు పంటలు



వస్తాయి, వ్యవసాయం చేసే రైతు అందరికన్నా గొప్పవాడు వ్యవసాయంలోనే సాయం ఉంది అగ్రికల్చర్ లోనే కల్చర్ ఉంది ప్రపంచానికి కల్చర్ ని సహాయం చేసే గుణాన్ని నేర్పిన స్ఫూర్తి రైతన్న రైతే రాజ్యానికి వెన్నుముక రైతు వ్యవసాయం చేస్తేనే అందరికీ తినడానికి వస్తుంది. కల్చరని వ్యవసాయాన్ని మానేస్తే దేశానికి ప్రజలకు పట్టెడు అన్నం పెట్టి దిక్కు ఉండదు. వ్యవసాయం చేస్తేనే ప్రతి ఒక్కరు నోటిలోనికి ముద్ద పోతుంది. వ్యవసాయాన్ని కింద చూపు చూడకూడదు రైతే రాజు అలాంటి వ్యవసాయాన్ని రైతును ఆదరిద్దాం వ్యవసాయ రంగానికి తోడ్పడుదాం. అప్పుడే దేశం పురోగతి సాధిస్తుంది.

# బారి ర్యాలీ

**ఎమ్మిగనూర్ జూలై 1 పల్లె సాక్షి** ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు 56 వ రోజు సమ్మెలో భాగంగా ఎమ్మిగనూరు పురపాలక





సంఘం నుండి ర్యాలీగా బయలుదేరి సోమప్ప సర్కిల్ చేరుకొని నిరసన తెలియజేసి అక్కడనుండి తిరిగి YSR సర్కిల్ మీదుగా మా ఎమ్మిగనూరు మున్సిపల్ ఆఫీస్ మా శిబిరానికి చేరుకోవడం జరిగింది మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన విధులను ఆపివేసి సమ్మెకు కూర్చోవడం జరిగినది.... కర్నూలు జిల్లాఎమ్మిగనూరు మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు %వీ% నారాయణ మొదలైన వారు పాల్గొన్నారు

# జనసేన కార్యకర్తను పరామర్శించిన జనసేన

**మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి లక్ష్మన్న**

**5000 రూపాయలు ఆర్థిక సహాయం**

**పెద్దకడుబూరు జూలై 01 (టుడే పల్లెసాక్షి ):** కౌతాలం మండల పరిధిలోని బదినేహాళ్ గ్రామం ఎర్ర సామి జనసేన పార్టీ కార్యకర్త కు బైక్ యాక్సిడెంట్ జరిగిందని గాయాలతో



బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని ఎర్రి స్వామిని పరామర్శించి మంత్రాలయం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ లక్ష్మన్న జనసేన కార్యకర్తకు ఎర్రి స్వామికి చికిత్స నిమిత్తం 5000 రూపాయలును ఆర్థిక సహాయం కింద అంద చేయడం జరిగిందని మంగళవారం పెద్దకడబూరు మండలం జాలవడి గ్రామానికి చెందిన జనసేన పార్టీ మండల అధ్యక్షులు బజారప్ప తెలిపారు. జనసేన పార్టీ నమ్ముకున్న వ్యక్తులకు అన్ని రకాలుగా ఆదుకుంటూ కార్యకర్తలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో జి. శీను జాలవడి గ్రామ ప్రజలు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకుడు

**ఆ పరిశుభ్రంగా ఉన్న డ్రైనేజ్ కాలువను పరిశుభ్రంగా ఉంచిన మీ సేవకుడు**

**జై భీమ్ ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి మంచోది రవికుమార్**








**పెద్దకడబూరు జూలై 01 (టుడేపల్లెసాక్షి ):** మండల కేంద్రమైన పెద్దకడుబూరు లోని స్థానిక ఎస్సీ కాలనీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు దాదాపుగా వారం రోజుల నుండి డ్రైనేజ్ లోనే చెత్తాచెదారం నిండికోపోయి దుర్వాసన రావడంతో సేవా భావం కలిగి మంగళవారం ప్రజా సేవకుడిగా డ్రైనేజ్ లో ఉన్న చెత్తాచెదారాన్ని క్లీన్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి మంచోది రవికుమార్ తెలియజేస్తూ గ్రామంలోనే ఉన్న సమస్యలను పత్రికా ముఖాన తెలియపరిచిన పంచాయతీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. అలాగే భారత రాజ్యాంగం రచించినటువంటి అంబేద్కర్ కళ్ళ ముందు ఇలా కనిపిస్తుంటే అధికారులు మాత్రం కళ్ళు మూసుకో పోతున్నారని తెలిపారు. మరీ ముఖ్యంగా ఊరు మొత్తం వర్షపు నీళ్ళు మురికి కాలువలు గుండా వచ్చి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆగడం వలన చుట్టుపక్కల ఉన్న స్థానిక ప్రజలకు దుర్వాసన వెదజల్లి రోగాలు బారిన పడే అవకాశం ఎక్కువగా ఉందని ఈ డ్రైనేజీ మాత్రం పంచాయతీ అధికారుల దృష్టిలో ఉంచుకొని ఎప్పటికీ అప్పుడు క్లీన్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను వారు కోరారు. ఈ కార్యక్రమం లో ఎసురాజు,జి.రవి స్థానిక కాలనీ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆ ధైర్య పడొద్దు అండగా నేనున్నా...!!

**గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారం...గ్రామాలలోని అభివృద్ధికి కృషి చేస్తున్నామని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి హామీ**

**ప్రతి ఇంటికి తాగునీరు కొళాయి అందిస్తాం ...గ్రామంలో దాదాపుగా 200 కొళాయిలు వేయించిన ఎమ్మెల్యే**







**పెద్దకడబూరు జూలై 01 (టుడే పల్లెసాక్షి ):** మండల పరిధిలోని నాగులపురం గ్రామంలో ఇంటింటికీ తాగునీటి కుళాయిలను మంగళవారం ప్రారంభించారు. దాదాపు రూ.5 లక్షల నిధులతో తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేసినట్లు ఆర్డబ్ల్యూఎస్ ఎఈ.సాయి కుమార్ తెలిపారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.26.50 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు ద్వారా నీటి సరఫరా జరుగుతున్నట్లు వెల్లడించారు. దాదాపుగా గ్రామంలో ప్రతి ఇంటికి తాగే నీరు అందించిన మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగరెడ్డి నియోజవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారంతో సంబంధం లేకుండా ప్రజలకు ఎల్లప్పుడూ సేవలు చేసేందుకు మంత్రాలయం నియోజవర్గం అభివృద్ధి పదంలోకి ముందుకు తీసుకెళ్లేందుకు ఇంకా కష్టపడి పని చేస్తానని ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు మండల ప్రజలకు గ్రామ ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకడబూరు మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, మంత్రాలయం తాలూకా బూత్ లెవెల్ విభాగం అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, మంత్రాలయం నియోజవర్గం రైతు విభాగం అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి,గ్రామ సర్పంచ్ హనుమంత్ రెడ్డి,వైసిపి నాయకులు ముక్కరన్న బొగ్గుల ఆర్లప్ప,మాజీ ఎంపీటీసీ కేపీ.ఎల్లప్ప,తెలుగు వీరేష్,కడబూరి, ఎంపీటీసీ లక్ష్మన్న,జాము ఆంజనేయ, నాగలాపురం గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...


# సైబర్ నేరగాళ్లపై ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండండి

**ఆడపిల్లల చదువు దేశానికి వెలుగు...ఎమ్మిగనూరు డిఎస్పి ఉపేంద్ర బాబు స్పష్టం**

**కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో సైబర్ నేరగాళ్లపై అవగాహన...స్థానిక ఎస్ ఐ పి.నిరంజన్ రెడ్డి**







**పెద్దకడబూరు జూలై 01 (టుడే పల్లెసాక్షి ):** మండల కేంద్రమైన పెద్ద కడుబూరు గ్రామంలోని స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల నందు విద్యార్థులకు ఎమ్మిగనూరు ఎస్డిపిఓ ఎం. ఉపేంద్ర బాబు సైబర్ నేరాలు వలన కలిగే నష్టాలపై విద్యార్థినిలకు స్థానిక ఎస్సై పి. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ ఉపేంద్ర బాబు జరుగుతున్న సైబర్ నేరగాళ్లపై ఆడపిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా విద్యార్థినీలుగా చదువుకుంటున్న సమయంలో చాలా జాగ్రత్త వహించి ఉపాధ్యాయులు నేర్పించిన విద్యను శ్రద్ధగా విని తల్లిదండ్రులు కష్టార్జిత ఫలితమే మా చదువు అని తెలుసుకోవాలని తెలిపారు. సైబర్ మోసగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పడుతూ ముఖ్యంగా సోషల్ మీడియా నందు వ్యక్తిగత సంబంధిత ఫోటోలు మరియు సమాచారంను పంపరాదని అలాగే తెలియని వారితో చాటింగ్,వీడియో కాల్స్ చేయరాదని విద్యార్థినిలకు తెలియజేయడం జరిగింది. మరీ ముఖ్యంగా బాలికలు 18 సంవత్సరాలు నిండక మునపే బాల్యవివాహాలు చేసుకోవడం వల్ల కలిగే నష్టాలు గురించి తెలియజేసి బాల్య వివాహాలు చేసుకోకూడదని వారన్నారు. అలాగే మహిళల పట్ల జరిగే నేరాలు గురించి తెలియజేసి అవి జరగకుండా ఉండేందుకు పాటించవలసిన సూచనలు తెలిపారు. అలాగే శక్తి యాప్ గురించి తెలియజేసి ఎమర్జెన్సీ పరిస్థితిలో శక్తి యాప్ ను కచ్చితంగా ఆడపిల్లలుగా మీరు వాడవలెనని స్పష్టత చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ప్రిన్సిపల్ రుక్సానా పర్వీన్,ఎస్సై పి.నిరంజన్ రెడ్డి మరియు ఎమ్మిగనూరు శక్తి టీం ఏఎస్ఐ నటరాజ్,హెడ్ కానిస్టేబుల్ కరిముల్లా,నాగన్న, జయరాముడు, మరియు వారి సిబ్బంది,కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయినీల సిబ్బంది పాల్గొన్నారు.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

# కొలువు దీరిన పీర్ల దేవుళ్ళు

## గ్రామాలలో దర్శమించిన పీర్ల దేవుళ్ళు

**పెద్దకడబూరు గ్రామంలో బుధవారం రాత్రి నుండి ఘనంగా మొహారం వేడుకలు... భక్తులు పాలిటే పీర్ల దేవుళ్ళు....**

**వివిధ వేషధారణలతో అలంకరించునున్న గ్రామ ప్రజలు...**

**పెద్దకడుబూరు, జూలై,01,టుడే పల్లెసాక్షి :** మండలంలోని పీర్ల దేవుళు వారి ఆలయం దగ్గర కొలువుదీరారు.










పెద్దకడబూరు,కంబలదిన్నే, జాలవాడి, చిన్నతుంబలం, నౌలేకల్లు, ముచ్చిగిరి, మేకడోణ, హులికన్వి, పీకలబెట్ట రంగాపురం, దొడ్డి మేకల, గంగులపాడు, హనుమపురం, రాగిమాన్ దొడ్డి, బసలదొడ్డి,తదితర గ్రామాలలో మంగళవారం ఆయా గ్రామాల మసీదు ఆలయాలలో పీర్ల దేవుళ్ళు కొలవదీరుతో దర్శనమిచ్చారు.ఈ మొహారం పండుగ వేడుకలు మంగళవారం నుండి ఆదివారం వరకు జరుపుకుంటామని ఆయా గ్రామ ముస్లిం మత పెద్దలు తెలిపారు. అయితే పెద్దకడబూరు మండల గ్రామంలోని వెలసిన మొహారం పండుగ వేడుకలును కుల మతాలకు అతీతంగా గ్రామ ప్రజలు చేరుకొని ప్రత్యేక భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అట్టహాసంగా పీర్ల దేవుళ్ళకు ప్రత్యేక పూజలు చేసి వారికి నైవేద్యం భక్తులు సమర్పించి. అలాగే గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా స్వామి వారి ముందు భాగంలో ఉన్న ఆలయ ముందు డప్పులు, వాయిద్యాలతో, వివిధ వేషధారణలతో అలంకరిస్తారు.ఈ సందర్భంగా వారు గురువారం రాత్రి చిన్న సరిగేస్ పీర్ల దేవుళ్ళను తమ భుజాలపై వేసుకొని గ్రామంలో వీది వీధిన ప్రతి ఇంటికి గడప దగ్గర చేరుకొని స్వామివారి మొక్కులు తీర్చుకోటరాని వారు తెలిపారు.శనివారం పెద్ద సరిగెస్ ఉంటుందని అన్నారు.ఆదివారం పెద్దకడుబూరు వేగువజామున 4:00గంటల నుండి గుమిటిలై తాత,హుస్సేన్ పీర్ తాత, గ్రామంలో ప్రతి వీధి గడప తిరుగుతూ 7:00 గంటల సమయమున గుమిటిలయ్య తాత అగ్గిలోకి ఎగరడం జరుగుతుందని హుస్సేన్ సాబ్ తాత అన్నారు.సాయంత్రం నిమజ్జన కార్యక్రమానికి పీర్ల దేవుళ్ళు పురువిధుల గుండా తిరిగి వెలుతాయని వారు తెలిపారు....

**ఈ మొహారం వేడుకలు గ్రామాలలో ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్ ఐ. పి. నిరంజన్ రెడ్డి..వెల్లడి**

పెద్దకడబూరు మండలంలోని ఆయా గ్రామ ముస్లిం మత పెద్దలు కులమతాలు అతీతంగా,అలాగే గ్రామం లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ చూడాల్సిన భాద్యత మీపై ఉందని పరమిషన్ కు వచ్చిన గ్రామ సర్పంచ్ లకు గ్రామ పెద్దలకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామ ప్రజలు సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పార్టీని బలోపేతం చేస్తాం

**ఎమ్మిగనూరు, జూలై,01,టుడే పల్లెసాక్షి :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాలంటీర్ విభాగం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కనకవీడు గ్రామానికి చెందిన యువ నాయకుడు శ్రీ బాలకృష్ణ గారు నియమితుల య్యారు. పార్టీ అభివృద్ధికి, సేవా కార్యక్రమాల విస్తరణకు శ్రమిస్తున్న ఆయనకు ఈ పదవి రావడం హర్షకరం.ఈ నియామకానికి తోడ్పాటునందించిన రాష్ట్ర మేధావుల ఫోరం నేత శ్రీ కేర్ లక్ష్మికాంత్ రెడ్డి గారిని



బాలకృష్ణ గారు మర్యాదపూర్వకంగా కలిసి, కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు.కె.ఆర్ లక్ష్మికాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ "బాలకృష్ణ గారి లాంటి యువ నాయకులకు బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీ భావజాలం మరింత విస్తృతమవుతుంది. వాలంటీర్ వ్యవస్థ మరింత సమర్థవంతంగా సేవలందించగలదు" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బాలకృష్ణ గారు మాట్లాడుతూ "వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి,మాజీ ఎంపీ,ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి నాయకత్వాన్ని గ్రామస్థాయికి చేర్చే విధంగా వాలంటీర్ వ్యవస్థను బలోపేతం చేస్తాను. ప్రభుత్వ సంక్షేమ పథకాల్ని ఇంటింటికీ తీసుకెళ్లే బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తాను. ఈ అవకాశానికి కారకులైన కేర్ లక్ష్మికాంత్ రెడ్డి గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని తెలిపారు.

## డ్రైనేజీలు వీధిలైట్లు వాటర్ సమస్యలు పరిష్కరించాలి

**పెద్దకడుబూరు, జూలై,01,టుడే పల్లెసాక్షి** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ పెద్దకడబూరు మండల పరిధిలో ఆయా గ్రామా లలో పంచాయతీ కార్యదర్శులు నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. చాలా గ్రామాలలో డ్రైనేజీలు నిండి పోయి వాటర్ సమస్య వీధి లైట్లు సమస్య ఉన్న పేద ప్రజలేమో తన సమస్య చెప్పడానికి ఆఫీస్ చుట్టూ తిరిగినా కూడా పరిష్కరించే నాధుడే లేదు. పంచాయతీ కార్యదర్శుకు సమస్య చెప్పిన కూడా ఇదిగో అక్కడ ఉన్నాం. ఇక్కడ ఉన్నాము, అంటూ రేపు చేపిస్తాం ఎల్లుండి




చేపిస్తామంటూ కాలయాపన చేయడం జరుగుతుంది.ఈ విషయంపై ఎంపీడీవో స్పందించి మండల గ్రామాలలో పరిశుభ్రతంగా ఉండే విధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శిలకు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ గా డిమాండ్ చేస్తున్నాం లేనియెడల పెద్ద ఎత్తున ఎంపీడీవో ఆఫీస్ ముట్టడిస్తామని అన్నారు.

## రైతులపై భారం మోపే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోండి

**బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి గారు డిమాండ్**

**ఎమ్మిగనూరు, జూలై 1,పల్లెసాక్షి :** రైతుల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి నాంది అవుతుందని పేర్కొంటూ, రైతులపై పంటల బీమా కోసం ప్రీమియం భారం మోపే



కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీ వీరుపాక్షి రెడ్డి గారు తీవ్రంగా విమర్శించారు. ముగతి గ్రామంలో ఆయన సగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రైతు సంక్షేమం కేంద్ర బిందువుగా సాగిందని గుర్తు చేశారు.రైతులపై ఒక్క రూపాయి భారమూ వేయకుండా, ఉచిత పంటల బీమా ద్వారా 54 లక్షల మంది రైతులకు ?7,800 కోట్ల బీమా నగదు నేరుగా ఖాతాల్లో జమ చేయడం జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వ విశిష్టత. కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, రైతులే ప్రీమియం చెల్లించాలి అని చెబుతోంది. ఇది రైతులను దగా చేయడమే కాకుండా, వారి ఆర్థిక స్థితిని మరింత దిగజార్చే చర్య" అని ఆయన అన్నారు. వర్షాభావంతో అల్లాడుతున్న రైతులకు ఇప్పుడు హెక్టరుకు వేల రూపాయలు చెల్లించమని ఒత్తిడి చేయడం అన్యాయమని, ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.వైయస్ జగన్ గారు రైతుకు అండగా నిలబడ్డ నాయకుడు. ఆయన హయాంలో ఎలాంటి అవినీతి లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా రైతులకు గౌరవం కలిగింది. అదే దారిలో మేం కొనసాగుతాం. రైతుల పక్షాన మా పోరాటం ముమ్మరం చే స్తాం" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నందవరం మండల ఉపాధ్యక్షులు రాఘవ రెడ్డి,రంగా రెడ్డి,సోమశేఖర్ రెడ్డి,లింగ రెడ్డి, బీముడు, పింజారి రాజాక్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా... శివరామరెడ్డి

**పెద్దకడబూరు,జూలై 1 : (టుడేపల్లెసాక్షి ):** వైసీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా పెద్దకడబూరు గ్రామానికి చెందిన ఆర్.శివరామరెడ్డి నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను వైసీపీ కేంద్ర పార్టీ కార్యాలయం విడుదల చేసింది.మంగళవారం పెద్దకడబూరులో శివరామరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా నియమించిన మాజీ సీఎం జగన్,ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి,వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి,జిల్లా రైతు విభాగం అధ్యక్షులు రవిచంద్ర రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో వైసీపీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అలాగే



కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడతామన్నారు.సూపర్ సిక్స్ పథకాలను అమలు కోసం ప్రజల పక్షాన నిలబడి వైసీపీ యువజన విభాగం పోరాడుతుందని తెలిపారు.

## రాష్ట్ర బిజెపి నయా సారధిని కలిసిన అనంతరామయ్య

అచ్చంపేట జూలై 1,పల్లె సాక్షి, బిజెపి రాష్ట్ర నూతన సారథిగా మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీఎన్ మాధవ్ ను అధిష్టానం ఖరారు చేసింది.ఈ సందర్భంగా పెదకూరపాడు నియోజకవర్గ బిజెపి నాయకులు అనంతరామయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అనంతరామయ్య మాట్లాడుతూ శాసనమండలిలో మాధవ్ సేవలు అందించారని మండలిలో బిజెపి ఫ్లోర్ లీడర్ గా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు.పివీఎన్ మాధవ్ రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అన్నారు.బిజెపి పార్టీలో మాధవ్ ఎన్నో పదవులు అనుభవించారని అది



గుర్తుంచుకుని మాధవను రాష్ట్ర బిజెపి సారధిగా అధిష్టానం ఎన్నిక చేసిందన్నారు.

## రహదారి ఇలా.....వెళ్లేదేలా....

**ఉయ్యాలవాడ, జూలై 1:( టుడే పల్లె సాక్షి) :** మండలంలోని మాయలూరు గ్రామంలో బీసీ కాలనీకి వెళ్లే రహదారులపై మురుగునీరు తొలగించాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు. రైతు సేవా కేంద్రం, గ్రామ సచివాలయం, పాఠశాల, అంగన్ వాడి కేంద్రాలకు వెళ్లాలంటే కాలనీవాసులు మురుగు నీటిని దాటుకొని వెళ్లాల్సిన పరిస్థితి. విద్యార్థులు, చిన్నారులు, వృద్ధులు నిత్యం రాకపోకలు సాధించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో సిమెంట్ రోడ్లు అయితే నిర్మించారు. మురుగు నీరు వెళ్లేందుకు కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో ఇళ్లల్లో నుండి వదిలే వృధా నీరు, వర్షపు నీరు వెళ్లేందుకు మురికి కాలువ లేకపోవడంతో రోడ్లపైనే నీరు ఆగిపోయింది,







దుర్వాసన వెదజల్లుతూ నిత్యం దోమలు విలయతాండవం చేస్తున్నాయి. రాత్రి వేళల్లో నిద్ర పోలేకపోతున్నాం, దోమలతో అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉందని మా సమస్యలను ఎన్నిసార్లు పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయి అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని కాలనీ ప్రజలు వాపోతున్నారు.

## నమ్మించి ఓట్లు వేయించుకున్న ప్రజలుకు సంక్షేమ పథకాలు అందించాలి..!!

**మాజీ ఎంపీపీ రఘురామ్..**







**పెద్దకడబూరు,జులై 01 (టుడేపల్లెసాక్షి ):**

కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం మాజీ ఎంపీపీ రఘురాం మంగళవారం తాడేపల్లి ఆఫీసులోని మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలవడం జరిగింది. అదేవిధంగా రఘురాం మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జ్ పేరు చెప్పుకొని రాఘవేంద్ర రెడ్డి నియోజకవర్గంలో ప్రతి ఉద్యోగ పోస్టుకు లంచం తీసుకుంటూ నియోజకవర్గ అభివృద్ధిని భ్రష్టు పట్టిస్తున్నారని అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు చెప్పిందే కానీ అమలు పరచలేదని అయితే నియోజకవర్గంలో అభివృద్ధి చేశామని రాఘవేంద్ర రెడ్డి చెప్పుకుంటూ ఉన్నారని కానీ 2019లో వైసీపీ గవర్నమెంట్ వచ్చిన తర్వాత నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి అయిందో టిడిపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుసుకోవాలని అలాగే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని అదేవిధంగా నియోజకవర్గంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలు గురించి ఎప్పటికప్పుడు నియోజకవర్గ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి వివరిస్తూ ఉన్నామని మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి వారు తెలియజేశారు.

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com